

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



సంపుటి 7 | సంచిక 140 | కర్నూలు | గురువారం, 05 అక్టోబర్ 2023 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari




- శ్రీచక్ర, విశాఖపట్నం

**రాజధానికి సమాయత్తం చేస్తున్న అధికారులు**
**దసరా నాటికి రాజధానిని మార్చే యోచనలో ఏర్పాట్లు**

# విశాఖ వైపు.. వేగంగా అడుగులు

రాష్ట్రంలో ఓ వైపు అరెస్టులు,కేసులు వంటి వాటితో విపక్షాలకు గుక్కతిప్పకోకుండా చేస్తున్న సిఎం జగన్ తన ఎజెండాను అమలు చేసేలా పావులు కదుపుతున్నారు. విపక్షాల విమర్శలు, కేసులు ఎలా ఉన్నా ఆయన మాత్రం విశ్యాఖ వైపు అడుగులు వేస్తున్నారు. అక్కడ రాజధాని మార్పునకు సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. విశాఖపట్నం నుంచి పరిపాలన సాగించేందుకు రుషికొండపై ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. పర్యాటకశాఖ రిసార్టుల పేరుతో సీఎం కార్యాలయ భవనాలకు దాదాపు రూ.200 కోట్ల వరకూ నిధులు వెచ్చించారు. ప్రస్తుతానికి అవి పర్యాటక భవనాలేనని, పూర్తయ్యాక ప్రభుత్వం ఏ విధంగానైనా ఉపయోగించుకోవచ్చంటూ వైకాపా నేతలు ఇప్పటికే మీడియా సమావేశాల్లో చెప్పకొచ్చారు. ఈ నెల 23, 24వ తేదీల్లో ముఖ్యమంత్రి విశాఖకు రానున్నారని, పరిపాలన ఇక్కడి నుంచే సాగుతుందని చెబుతున్నారు. 2

## భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ !



**స్టాక్‌హోం, అక్టోబర్ 4(శ్రీచక్ర) :**

భౌతిక శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది నోబెల్ పురస్కారం లభించింది. అణువులు, పరమాణువుల్లోని ఎలక్ట్రాన్ల ప్రపంచాన్ని అన్వేషించేందుకు మానవాళికి కొత్త సాధనాలను అందజేసిన వారి ప్రయోగాలను గుర్తింపుగా ఈ బహుమతి లభించింది. భౌతిక శాస్త్రవేత్తలు పియర్రె అగొస్తిని, ఫెరెన్‌క్ క్రాయిస్జ్, అన్నె హుయిలర్‌లకు నోబెల్ బహుమతిని ప్రకటిస్తున్నట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. కాంతి తరంగాల ఆటో సెకండ్ పల్స్‌ను ఉత్పత్తి చేసే పరిశోధనలకు వీరికి ఈ పురస్కారం దక్కింది. ఆటో సెకండ్ అనేది చాలా స్వల్పమైనది, ఒక సెకనులో ఈ ఆటో సెకండ్లు చాలా వుంటాయి, విశ్వం ఆవిర్భవించినప్పటి నుండి ఇలాంటి సెకండ్లు చాలా వుంటాయి. అణువుల్లో, పరమాణువుల్లో ఏం జరుగుతుందో దృశ్యాలను చిత్రీకరించేందుకు కాంతి తరంగాలకు సంబంధించిన ఈ స్వల్ప పల్స్‌లను ఉపయోగిస్తారు. అనేక దశాబ్దాల పాటు వీరి పరిశోధన సాగింది. ఒక పదార్ధంలో ఎలక్ట్రాన్లు ఎలా వ్యవహరిస్తాయో అర్థం చేసుకోవడానికి ఈ కొత్త సాంకేతికత చాలా కీలకమైనది.

## అమెరికా రాజకీయాల్లో పెను సంచలనం.. పదవి కోల్పోయిన స్పీకర్



**వాషింగ్టన్,అక్టోబర్ 4(శ్రీచక్ర) :**

అమెరికా రాజకీయాల్లో మరో సంచలనం నమోదు అయ్యింది. ఊహించని రీతిలో యూఎస్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ స్పీకర్ మెక్‌కార్తి తన పదవిని కోల్పోయారు. ఆయనపై ప్రవేశపెట్టిన తీర్మానానికి సొంత పార్టీ రిపబ్లికన్ సభ్యులు మద్దతు ప్రకటించడం విశేషం. గత 234 ఏళ్లలో తొలిసారిగా స్పీకర్ ఓటింగ్ ద్వారా తొలగింపు పరిణామం చోటుచేసుకుంది. అధికార డెమొక్రట్స్‌కు సహకరిస్తున్నారనే ప్రధాన ఆరోపణపై రిపబ్లికన్లు ఆయనపై మంటతో ఉన్నారు. ఈ క్రమంలోనే డెమొక్రట్స్ ఆయనకు వ్యతిరేకంగా తీర్మానం ప్రవేశపెట్టారు. మంగళవారం జరిగిన ఓటింగ్‌లో తీర్మానానికి అనుకూలంగా 216 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా 210 ఓట్లు పడ్డాయి. ఎనిమిది మంది రిపబ్లికన్ రెబెల్స్ ఆయనకు వ్యతిరేకంగా ఓటేశారు. మెక్‌కార్తి తీరు పట్ల రిపబ్లికన్లు చాలాకాలంగా అసంతృప్తితో ఉన్నారు. అధ్యక్షుడు జో బైడెన్‌పై అభిశంసన విచారణకు అనుమతి మంజూరు చేయడంలోనూ ఆయన అలసత్వం ప్రదర్శించడంపై రగిలిపోయారు. అయితే అధ్యక్ష ఎన్నికలు దగ్గరపడుతుండడం, ట్రంప్‌పై న్యాయపరమైన చిక్కులు తదితరాలతో సంయమనం పాటించారు. ఈ క్రమంలో.. ప్రభుత్వ షట్‌డౌన్‌ను నివారించడానికి నిధులను పాస్ చేయడానికి డెమొక్రాట్‌లపై ఆయన ఆధారపడటాన్ని రిపబ్లికన్లలో కొందరు సహించలేకపోయారు. ఓటింగ్‌లో వ్యతిరేకంగా ఓటేసి ప్రతీకారం తీర్చుకున్నారు.

## చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్‌లపై విచారణ

- **కేసును నేటికి వాయిదా వేసిన ఎసిబి కోర్టు**

**విజయవాడ,అక్టోబర్4(శ్రీచక్ర) :**

చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్‌లపై విచారణను విజయవాడ ఏసీబీ కోర్ట్ గురువారానికి వాయిదా వేసింది. ఇప్పటికే ఇరువురు న్యాయవాదుల వాదనలు విన్న న్యాయమూర్తి మిగతా వాదనలను గురువారం ఉదయం వింటానని చెప్పారు. బుధవారం ఉదయం నుంచి చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై కోర్టులో హోరాహోరీ వాదనలు జరిగాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో లభించిన అన్ని ఆధారాలు కోర్టు ఎదుట ఉంచామని, చంద్రబాబు పాత్ర ఉందని సీఐడీ గుర్తించిన అన్ని వివరాలను పరిశీలిస్తే అర్థమవుతుందని పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. చంద్రబాబు గురించి చెప్పడానికి స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఇదేమి ఫిక్షన్ స్టోరీ కాదని, కల్పిత పాత్ర కాదని వ్యాఖ్యానించారు. స్కామ్ జరిగిందని ఆధారాలు ఉన్నాయి కాబట్టే మరింత లోతుగా విచారించేందుకు కస్టడీకి ఇవ్వాలని, బెయిల్ ఇవ్వొద్దని కోరుతున్నామని పేర్కొన్నారు. చంద్రబాబుకు బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని, బెయిల్ ఇవ్వొద్దని, అందువల్ల చంద్రబాబు బెయిల్ పిటిషన్ డిస్మిస్ చేయాలన్నారు. స్కిల్ కుంభకోణం దర్యాప్తు కీలక దశలో ఉంది. దర్యాప్తుకు కీలకంగా ఉన్న దశలో చంద్రబాబుకి బెయిల్ ఇవ్వడం సరికాదని వాదించారు. ఇప్పటికే చంద్రబాబు పీఏ పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ పార్థసాని విదేశాలకు పారిపోవడం వెనుక చంద్రబాబు హస్తం ఉంది. స్కిల్ కుంభకోణంలో రూ.270 కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైంది. డొల్ల కంపెనీల పేరుతో నిధులు దారి మళ్లించారని వాదించారు. చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై న్యాయవాది ప్రమోద్ కుమార్ దూబే వాదనలు వివిపించారు. ‘ స్కిల్ కేసులో చంద్రబాబు వైపు ఎలాంటి తప్పిదాలు లేవు. అప్పటి ఆర్థిక శాఖ ఉన్నతాధికారి కే.సునీత గుజరాత్ వెళ్లి అధ్యయనం చేశారు. సునీత అధ్యయనం చేసి ఎలాంటి అభ్యంతరం సీమెన్స్ ప్రాజెక్టుకు తెలపలేదు. సీమెన్స్ ప్రాజెక్టుకు ఎలాంటి అభ్యంతరం లేకుండా కేబినెట్ ఆమోదం పొందిందన్న విషయమై ఆధారాలు ఉన్నాయి. కాస్ట్ ఎవాల్యూయేషన్ కమిటీ స్కిల్ ప్రాజెక్ట్ ఎక్విప్‌మెంట్ ధరను నిర్ధారించింది. ఆ కమిటీలో చంద్రబాబు లేరు. ఆ కమిటీలో ఉన్న భాస్కరరావు ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద ఉన్నారు. సుప్రీంకోర్టు నవంబర్ 16 వరకు మధ్యంతర బెయిలును పొడిగించింది. చంద్రబాబుకు ఎలాంటి నోటీసివ్వకుండా అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన తర్వాత విచారణ చేపట్టారు. ఆ తర్వాత రెండు రోజుల కస్టడీలోనూ విచారణ చేపట్టారు. ఇప్పుడు మళ్లీ కస్టడీ కావాలంటున్నారు.. అవసరం **(మిగతా2లో..)**

## పసుపు బోర్డు గిరిజన వర్సిటీకి కేంద్రం ఆమోదం

కృష్ణాజలాల వివాఆదంపై బోర్డు ఏర్పాటు

ఉజ్వల గ్యాస్ సిలిండర్ ఇక 300 రాయితీ


కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు ప్రకటన




**న్యూఢిల్లీ,అక్టోబర్4(శ్రీచక్ర) :**

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు ములుగులో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో గిరిజనుల ఉన్నత విద్య కోసం ఈ వర్సిటీని రూ.889.07కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రులు అనురాగ్ ఠాకూర్, కిషన్ రెడ్డి సహా పలువురు మీడియాకు వెల్లడించారు. ఉజ్వల పథకం లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్ పై ఇచ్చే రాయితీని రూ.300లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి విధివిధానాలు రూపొందించాలని రెండో కృష్ణా ట్రైబ్యునల్‌కు మంత్రివర్గం విజ్ఞప్తి చేసిందన్నారు. ఈ నిర్ణయం వల్ల 50లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని కిషన్ రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. కొత్త నిబంధనలు రూపొందించి తమ వాటాను తేల్చాలని తెలంగాణ కోరుతోందన్నారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జలాల పంపిణీ చేయాలన్నారు. కేంద్రం నిర్ణయంతో తెలంగాణ ఆకాంక్ష నెరవేరుతుందని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఇటలీలో ఘోర రోడ్డు ప్రమాదం.. 21 మంది దుర్మరణం



**రోమ్, అక్టోబర్ 4(శ్రీచక్ర) :**

ఇటలీలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అతి వేగంతో వచ్చిన ఓ బస్సు బ్రిడ్జిపై నుంచి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పిల్లలు సహా 21 మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. వెనీస్‌లోని చారిత్రక ప్రాంతాలను సందర్శించి మాంటేరా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం సాయంత్రం వెనీస్ నుంచి మాంటేరాకు బస్సు బయల్దేరింది. రాత్రి 7 :30 గంటల ప్రాంతంలో వెనీస్ బ్రిడ్జిపైకి రాగానే అదుపుతప్పిన బస్సు కిందపడిపోయింది. 50 అడుగుల ఎత్తులో నుంచి ఒక్కసారిగా ఎలక్ట్రిక్ వైర్లపై పడటంతో బస్సులో నుంచి మంటలు చెలరేగాయని అధికారులు వెల్లడించారు. బస్సు తగలబడటంతో అందులోని ప్రయాణికులకు కూడా మంటలు అంటుకున్నాయని తెలిపారు. ప్రమాద సమయంలో 40 మంది ప్రయాణికులు ఉండగా.. వారిలో ఇద్దరు పిల్లలు సహా 21 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదంలో గాయపడినవారిని సహాయక సిబ్బంది స్థానిక ఆస్పత్రికి తరలించారు. అయితే చాలామంది క్షతగాత్రులను కాలిపోయిన దశలోనే ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. దీంతో మరణాల సంఖ్య కూడా మరింత పెరిగే అవకాశం ఉంది. కాగా, ప్రమాదానికి ముందు బస్సు డ్రైవర్ అస్వస్థతకు గురై ఉంటారని వెన్నీస్ నగర కౌన్సిలర్ రెనాటో బోరాసో తెలిపారు. ఇక బస్సు ప్రమాదంపై ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



# అడవుల ధ్వంసంతో జంతుజాలానికి ముప్పు

పర్యావరణానికి కలిగే అపార నష్టంతోబాటు ఆ అడవుల మీద ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగిస్తున్న గిరిజనలు అభివృద్ధి గురించి కేంద్రం, రాష్ట్రాలు పెద్దగా పట్టించుకోవడం లేదు. అటవీ సంపదదతో పాటు, జంతు సంపదా హరించుకు పోతోంది. పులుల సంఖ్యను వేళ్ల మీద లెఉక్కపెట్టాల్సి వస్తోంది.పర్యావరణ విధ్వంసంతో పాటు, వన్యప్రాణులకు ఆవాసం లేకుండా చేయడం వల్ల జంతువులు అన్నవి లేకుండా పోతున్నాయి. అడవుల్లో చిన్న తరహా అటవీ ఉత్పత్తులను సేకరించి తమ జీవనాన్ని వెళ్ళదీస్తున్న చాలామంది పర్యావరణ విధ్వంసంతో హడలిపోతున్నారు. అడవులు ధ్వంసం అయితే వారి జీవనోపాధి ఏమౌతుందన్న విషయాలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. వారికి ప్రభుత్వం ఏ ప్రత్యామ్నాయాన్నీ చూపించకుండా అడవులను ధ్వంసం చేయడానికి అనుమతిస్తే అది వారందరి జీవితాలనూ నాశనం చేయడమే ఔతుంది. ఉమ్మడి సంపదను కొందరు కొల్లగొట్టి తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్న ఫలితంగా అనేకుల జీవితాలు విధ్వంసం అవుతున్నాయి. పలు దళిత, గిరిజన సంఘాలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదు. అటవీ భూములను ప్రైవేటీకరించే ఈ ప్రయత్నం ఒక పెద్ద సవాలును ముందుకు తెచ్చింది. అది కేవలం అడవీ భూములకు సంబంధించినదే కాదు, మొత్తం భూమికి సంబంధిం చినది. మన దేశంలో భూమి కొరత చాలా ఉంది. అంతే కాదు, ఆ కొరతను భర్తీ చేయడం కూడా అసాధ్యం. అటువంటప్పుడు ఆ పరిమితమైన భూమిని ఏ విధంగా వినియోగిస్తున్నారు అనేది ముఖ్యం. ఇదే క్రమంలో పర్యావరణ పరిరక్షణకు అడవులను, కొండలను కాపాడుకుంటూనే జంత సంరక్షణకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఉపాధి, ఆహార భద్రత, తదితర సామాజిక లక్ష్యాలపై ప్రభావం చూపకుండా ముందుకు సాగాల్సి ఉంది. భూ వినియోగాన్ని మాత్రం సామాజికంగా నియంత్రించాల్సిందే. వరిసాగులో ఉన్న భూములను ఇతరత్రా వినియోగించడాన్ని నియంత్రిస్తూ కేరళ రాష్ట్రంలో చేసిన చట్టం కొంత ఆలచించేదిగా ఉంది. భూమి చేతులు మారాక దాని వినియోగం మారితే అనర్థాలు తప్పవు. పంట పొలంగా ఉన్నది కాస్తా ఇళ్ళ నిర్మాణానికో, ఫ్యాక్టరీ కట్టడానికో ఉపయోగిస్తే భూమి ప్రయోజనం దెబ్బతినగలదు. ఇలాచేస్తూ పోతే తినడానికి అవసరమైన పంటలను కూడా పండించలేని విధంగా భూముల సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంని గుర్తించాలి. 1996లో సుప్రీం కోర్టు అటవీ భూములను వేరే విధంగా వినియోగించడాన్ని నిరోధిస్తూ తీర్పు చెప్పింది. పర్యావరణ రక్షణ దృష్ట్యా, స్వేచ్ఛా మార్కెట్ కార్యకలాపాలను నియంత్రిం చడం అవసరం. దేశ ప్రయోజనాలను కాపాడాలంటే ప్రైవేట్ కార్పొరేట్ల ప్రయోజనాలను నియంత్రించా ల్సిందే. ప్రస్తుతం మన దేశంలో భూ వినియోగం విషయంలో ప్రైవేట్ కార్పొరేట్ల ప్రయోజనాలు సామాజిక ప్రయోజనాలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. ఇప్పుడు రియల్ ఎస్టేట్ మార్కెట్ అవసరాల కోసం, గోల్ఫ్ కోర్సుల కోసం చాలా ఎక్కువమంది పేదలు నివసిస్తున్న భూములను ఖాళీ చేయిస్తున్నారు. స్వల్ప సంఖ్యలో ఉండేవారికోసం అధిక సంఖ్యాకుల ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారు. ఇటీవల పట్టణీకరణ కారణంగా వ్యవసాయ పొలాలన్నీ రియల్ వెంచర్లుగా మారుతున్నాయి. ఇద్దరు వ్యక్తుల మధ్య భూ లావాదేవీ జరిగినప్పుడు దానిని కొనేవారు సామాజికంగా ఆమోదయోగ్యమైన రీతిలోనే వినియోగించాలన్న షరతును విధించడం వల్ల కొంత ప్రయోజనం సాధించవచ్చు. భూమితో సహా అన్ని సంపదలూ సమిష్టిగా హరించుకుపోతున్నా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. చిన్న చిన్న రైతుల చేతుల్లో ఉండే భూమి కాస్తా కొద్దిమంది కార్పొరేట్ల హసతగం అవుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో, ఇతర రంగాలలో ఉన్న కార్పొరేట్లు ప్రాజెక్టులు చేపట్టి లాభాలను పిండుకోవడం కోసం దేశంలోని విస్తారమైన అటవీ ప్రాంతాలను నాశనం చేస్తున్నారు. దీంతో భవిష్యత్ తరాలకు అడవులు లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. మనదగ్గర జంతుజాలం అంతరించి పోతోంది. ఎక్కడి నుంచో చీతాలను తెచ్చి పెంచుకునే దుస్థితి ఏర్పడింది. అయినా అవికూడా ఇక్కడ మనుగడ సాగించలేకపోయాయి. ఈ అనర్థాలు పోవాలంటే అడవుల విధ్వంసాన్ని ఆపాలి. కొండలను నరికి వేయడంపై యుద్ధం చేయాలి. అటవీ సంరక్షణ చట్టానికి పదును పెట్టాలి. కొన్ని అటవీ ప్రాంతాలను ఇకముందు అడవులుగా పరిగణించకుండా చేస్తున్నా యత్నాలకు అడ్డుకట్టవేసి అటవీ సంరక్షణ చట్టం కోరలు పెంచాలి. 1996లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం అటవీ ప్రాంతంగా ఉన్న భూమిని, అది ఎవరి స్వాధీనంలో ఉన్నప్పటికీ, దానిని ప్రభుత్వ రికార్డుల్లో అటవీ ప్రాంతంగా నమోదు చేయకపోయినప్పటికీ, ప్రభుత్వం సంరక్షించాల్సిందే. అటవీ ప్రాంతాలను నమోదు చేయడంలో ప్రభుత్వ రికార్డులు ఘోరంగా ఉన్నాయి. అడవి అనే నిర్వచనమే చాలా అస్పష్టంగా ఉంది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. అందువలన సుప్రీం కోర్టు ప్రతీ రాష్ట్రంలోనూ ఒక నిపుణుల కమిటీని నియమించాలని, రికార్డుల్లో లేని అన్ని అటవీ ప్రాంతాలనూ గుర్తించాలని, వాటన్నింటికీ అధికారికంగా అటవీ ప్రాంతాలుగా గుర్తింపునివ్వాలని, అప్పుడే వాటిని చట్ట ప్రకారం సంరక్షించడం సాధ్యపడుతుందని ఆ తీర్పులో ఆదేశించింది. తీర్పు వచ్చిన రెండు దశాబ్దాలు దాటినా హర్యానా, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాల ప్రభుత్వాలు అటవీ ప్రాంతాలను గుర్తించడానికి కాని, వాటిని ప్రభుత్వ రికార్డులలో తగు విధంగా నమోదు చేయడానికి గాని ఏ విధమైన చర్యలూ తీసుకోలేదు. ఏకంగా చట్టానికే సవరణలు తెచ్చి రికార్డులకెక్కని అటవీ భూములకు ప్రభుత్వ సంరక్షణ లేకుండా చేస్తోంది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసిన రాష్ట్రాలను హెచ్చరించి ఆ తీర్పు అమలు జరిగేలా చూసి వుండాలి. లేదా కేంద్ర ప్రభుత్వమే ఒక నిపుణుల కమిటీని నియమించి అన్ని రాష్ట్రాల్లోనూ నమోదు కావలసిన అటవీ ప్రాంతాలను గుర్తించి అవి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయాలని ఆ యా రాష్ట్రాలను ఆదేశించాలి. ఇప్పటిదాకా, దేశంలో అటవీ భూముల విస్తీర్ణం వాస్తవంగా ఎంత ఉందో ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. అడవుల మీద ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులను, వన్యప్రాణులను అడివికి దూరం చేస్తే మానవ మనుగడకే ముప్పు రాగలదని గుర్తించాలి.

## ఏటా ప్రపంచ జంతు దినోత్సవం

- వన్యప్రాణుల రక్షణె లక్ష్యంగా కార్యక్రమం

**న్యూఢిల్లీ,అక్టోబర్4(శ్రీచక్ర) :**

మనతో పాటు భూమ్మీద అనేక రకాల జంతువులు జీవిస్తున్నాయి. వాస్తవానికి మనుషుల కంటే ముందు నుంచే జంతువులు భూమిపై మనుగడ సాగిస్తున్నాయి. అయితే వాటి తర్వాత వచ్చిన మనుషులు మాత్రం జంతువులను వేటాడటంతో పాటు వాటి నివాసాలను సైతం ఆక్రమించుకుంటున్నారు. దీంతో వాటి మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. అలాంటి పరిస్థితులను నిరోధించడమే లక్ష్యంగా ఏటా అక్టోబర్ 4న 'ప్రపంచ జంతు దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ఈసారి ఈ ప్రపంచ వేడుకలకు బ్రిటన్‌లోని నేచర్‌వాచ్ ఫౌండేషన్ అనే జంతు సంక్షేమ స్వచ్ఛంద సంస్థ నాయకత్వం వహిస్తుంది. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు ఏంటో తెలుసుకుందాం.ప్రపంచ జంతు దినోత్సవానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జంతువుల సంరక్షణ పట్ల సామాన్య ప్రజల్లో అవగాహన కల్పించడం, జంతు సంరక్షణ ప్రాముఖ్యత తెలియజేయడంలో ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుంది. చెట్లు నరికివేయడం, అడవుల విస్తీర్ణం తగ్గడం ద్వారా జంతువులు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. వీటిని అరికట్టాలంటే ప్రపంచవ్యాప్తంగా సమర్థవంతమైన జంతు నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అవసరం. జంతువులకు సహజసిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం. ఈరోజును జంతు ప్రేమికుల దినోత్సవంగా కూడా పిలుస్తారు.

# ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్

- జిల్లాల్లో బిజీగా బిఆర్ఎస్ నేతలు
- అభివృద్ధి కార్యక్రమాలతో మంత్రుల బిజీ

**హైదరాబాద్,అక్టోబర్4(శ్రీచక్ర) :**

ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా రావచ్చున్న యోచనలో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీగా ఉన్నారు. తమ నియోజకవర్గాల్లో సుడిగాల పర్యటనలు చేస్తున్నారు. అనేక కార్యక్రమాలను చకచకా పూర్తి చేస్తున్నారు. మంత్రులు సొంత నియోజకవర్గాలు వీడి బయటకు రావట్లేదు. అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామాల్లో అప్పుడే ప్రచారహోరును చేపట్టారు. మేళతాళాలు, జులూస్‌లు మొదలయ్యాయి. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా సొంత నియోజకవర్గాలకే పరిమిత మయ్యారు. ఎప్పుడో ఒకసారి తప్ప పక్క నియోజకవర్గాల వైపు కన్నెత్తి చూడటంలేదు. హైదరాబాద్‌లోనూ అరుదుగానే కనిపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే లక్ష్యంతో గ్రౌండ్‌లోనే పని చేసుకుంటున్నారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జిల్లాల పర్యటనకు వెళ్తే తప్ప.. ఉమ్మడి జిల్లాల్లోనూ మంత్రులు కనిపించడంలేదు. తాము గట్టెక్కేందుకే ప్రాధాన్యమిస్తున్నారు. మంత్రి వర్గంలో సీఎం కేసీఆర్ సహా 18 మంది మంత్రులుండగా ఇందులో ముగ్గురు మండలి సభ్యులు. కేటీఆర్, హరీశ్ రావు మాత్రమే రాష్ట్రమంతా చుట్టేస్తున్నారు. మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పలు కార్యక్రమాలకు హాజరవుతున్నారు. వికారాబాద్ జిల్లా అభ్యర్థులను గెలిపించేందుకు మహేందర్‌రెడ్డి పనిచేస్తున్నారు. ఆగస్టు 21న 115 మంది అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. దీనికంటే కొన్ని నెలల ముందు నుంచే మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం సెగ్మెంట్ దాటి బయటకు రాలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉండటంతోనే ఆయన నియోజకవర్గం వదిలి బయటకు రావడంలేదని సొంత పార్టీ నేతలు చెప్తున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా అభ్యర్థుల ప్రకటనకు ముందు నుంచే నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారు. ప్రగతి భవన్‌లో ఎక్కువ.. నియోజకవర్గంలో ఎప్పుడో ఒకసారి కనిపించే మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇప్పుడు బాల్కొండ సెగ్మెంట్‌కే పరిమితం అయ్యారు. పోయిన సారి స్వల్ప ఓట్లతో గెలిచిన కొప్పుల ఈశ్వర్ కూడా ధర్మపురి నియోజకవర్గం దాటి బయట అడుగు పెట్టడం లేదు. కరీంనగర్?కు గంగుల కమలాకర్, నిర్మల్‌కు ఇంద్రకరణ్ రెడ్డి, మహబూబ్‌నగర్?కు శ్రీనివాస్ గౌడ్ పరిమితం అయ్యారు. నిరంజన్ రెడ్డి కూడా తన నియోజకవర్గం వనపర్తిపైనే ఫోకస్ పెట్టారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి సైతం తమ నియోజకవర్గాల్లోనే ఎక్కువ టైమ్ గడుపుతున్నారు. ఉమ్మడి నల్గొండ రాజకీయాల్లో అన్నీ తానై పని చేసే మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేటకే ప్రాధాన్యత ఇస్తున్నారు.

# విశాఖ వైపు వేగంగా అడుగులు

రాజధానికి సమాయత్తం చేస్తున్న అధికారులు

దసరా నాటికి రాజధానిని మార్చే యోచనలో ఏర్పాట్లు

**విశాఖపట్నం,అక్టోబర్4(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో ఓ వైపు అరెస్టులు,కేసులు వంటి వాటితో విపక్షాలకు గుక్కతిప్పుకోకుండా చేస్తున్న సిఎం జగన్ తన ఎజెండాను అమలు చేసేలా పావులు కదుపుతున్నారు. విపక్షాల విమర్శలు, కేసులు ఎలా ఉన్నా ఆయన మాత్రం విశ్వాఖ వైపు అడుగులు వేస్తున్నారు. అక్కడ రాజధాని మార్పునకు సంబంధించిన ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. విశాఖపట్నం నుంచి పరిపాలన సాగించేందుకు రుషికొండపై ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. పర్యాటకశాఖ రిసార్టుల పేరుతో సీఎం కార్యాలయ భవనాలకు దాదాపు రూ.200 కోట్ల వరకూ నిధులు వెచ్చించారు. ప్రస్తుతానికి అవి పర్యాటక భవనాలేనని, పూర్తయ్యాక ప్రభుత్వం ఏ విధంగానైనా ఉపయోగించుకోవచ్చంటూ వైకాపా నేతలు ఇప్పటికే మీడియా సమావేశాల్లో చెప్పుకొచ్చారు. ఈ నెల 23, 24వ తేదీల్లో ముఖ్యమంత్రి విశాఖకు రానున్నారని, పరిపాలన ఇక్కడి నుంచే సాగుతుందని చెబుతున్నారు. రుషికొండ సమీపంలో రాజధాని హంగులు కనిపించేలా సుందరీకరణ పనులను ఇప్పటికే 'జి-20' సన్నాహక సదస్సు పేరుతో చేశారు. మిగిలిన పనులు ప్రస్తుతం పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు. సుమారు రూ.4.03 కోట్లతో రుషికొండ సమీపంలోని వైఎస్ఆర్ వ్యూపాయింట్‌కు వచ్చే సందర్శకుల వాహనాలు నిలపడానికి, అక్కడ ట్రాఫిక్ సమస్యల్లేకుండా రహదారి విస్తరణకు ప్రతిపాదించారు. తాజాగా దసరాకు విశాఖ ముఖ్యమంత్రి వస్తున్నారన్న హడావుడితో సీతకొండ వద్ద రహదారి విస్తరణకు కొండ భాగం తొలచి పనులు మొదలు పెట్టారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు రహదారి విభాగినిపై రూ.16 కోట్ల వ్యయంతో గ్రిల్స్ ప్రతిపాదించి పూర్తి చేస్తున్నారు. వీటితోపాటు తాజాగా నగరంలో 20 ప్రాంతాల్లో రహదారులు, కూడళ్ళను అభివృద్ధి చేసేందుకు రూ.160 కోట్లు జీవీఎంసీ సాధారణ నిధులు కేటాయించారు. విశాఖలో ఏర్పాట్లు కొలిక్కి వచ్చేదానిని బట్టి సీఎంవో కార్యాలయం పూజ ముహూర్తం ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది..రుషికొండలో పర్యావరణ అడ్డంకుల వల్ల శాశ్వత సబ్‌స్టేషన్ ఏర్పాటుకు వీల్లేదని, అందుకని కంటెయినర్ మోడల్‌లో ఏర్పాటు చేసి భూగర్భ కేబుల్‌తో అనుసంధానం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రెండు నెలల క్రితం సుమారు రూ.7 కోట్లతో కంటెయినర్ విద్యుత్ సబ్టేషన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సీఎం సన్నిహితుడైన విశ్వేశ్వరరెడ్డికి చెందిన శిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌కు ఈ పనులు అప్పగించినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ పనులు తుదిదశకు చేరుకున్నాయి. మరోవైపు ఈపీడీసీఎల్ సొంతగా రూ.14.73 కోట్లతో 10.5 కి.మీ. మేర భూగర్భ కేబుల్ ఏర్పాటు చేసి దీనికి అనుసంధానం చేయనున్నట్లు తెలుస్తోంది. రుషికొండపై ఇప్పటికే రెండు భవనాలు పూర్తికాగా, రూ.19 కోట్లతో వేగంగా ఇంటీరియర్ పనులు, ఫర్నిచర్ ఏర్పాటు చేస్తున్నారు.ప్రధాన రహదారి నుంచి రుషికొండ చివరి వరకు 40 అడుగుల రోడ్డు పనులు పూర్తి చేశారు. తాజాగా రుషికొండ చుట్టూ ప్రహరీ నిర్మాణం, పచ్చదనం పెంపొందించడానికి పర్యాటకశాఖ రూ.12.50 కోట్లతో టెండర్లు ఆహ్వానించింది. రుషికొండ సమీపంలో ఓ పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు ఇప్పటికే ప్రతిపాదించారు. కొన్ని రోజుల క్రితం సీఎంవో కార్యాలయ భద్రత బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రస్తుతం రుషికొండ సమీపంలో హడావుడి వాతావరణం నెలకొంది.

# 16 నుంచి ఇవిఎంల తనిఖీలు

**రాజకీయ పార్టీలతో కలెక్టర్**

**విజయవాడ,అక్టోబర్4(శ్రీచక్ర) :**

ఈ నెల 16వ తేదీ నుండి ఈవీఎం ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెక్ (యఫ్ఎల్‌సి) ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు రాజకీయపార్టీల ప్రతినిధులకు తెలిపారు. స్పెషల్ సమరీ రివిజన్-2024లో భాగంగా ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెక్, యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ (ఏటిపి), ప్రత్యేక ఓటర్ల సంక్షిప్త సవరణ-2024కు సంబంధించి సమర్పించిన క్లయిమ్స్, అభ్యంతరాలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్‌లో బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈ నెల16వ తేదీ నుండి ఈవీఎం ఓటింగ్ యంత్రాలకు సంబంధించి ఫస్ట్ లెవెల్ చెక్ (యఫ్ఎల్‌సి) ప్రక్రియ ప్రారంభించి నవంబర్ 5వ తేదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ఈ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లలోని కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాట్‌లకు సంబంధించి బెల్ కంపెనీ నుండి వచ్చిన ఇంజనీర్ల పర్యవేక్షణలో అధికారులు యాక్సెప్టెన్స్ టెస్ట్ ప్రొసీజర్స్ (ఏటిపి)ను నిర్వహిస్తున్నరన్నారు. సెప్టెంబర్ 29 నుండి ప్రారంభమైన ఈ ప్రక్రియ పది రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాకు వచ్చిన 5,700 బ్యాలెట్ యూనిట్లు, 4180 కంట్రోల్ యూనిట్లు, 5,460 వివి ప్యాట్స్ ఓటింగ్ యంత్రాలకు సంబంధించి స్కానింగ్ ప్రక్రియ జరుగుతుందని, స్కానింగ్ యాక్సెప్టెన్స్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను పూర్తి స్థాయిలో పరిశీలించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ డిల్లీరావు అన్నారు. సమావేశంలో వైఎస్సార్ సిపి ప్రతినిధి వై. ఆంజనేయరెడ్డి, తెలుగుదేశపార్టీ ప్రతినిధి ఎల్ శివరాం ప్రసాద్, బిజేపి పార్టీ ప్రతినిధులు యం రమేష్, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్ ఉన్నారు.

# చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్‌లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి..)

ఏముందన్నారు. కేబినెట్ ఆమోదం పొందిన తర్వాతే సీమెన్స్ ప్రాజెక్టు అమల్లోకి వచ్చింది. కెబినెట్ నిర్ణయంపై చంద్రబాబు మీద కేసు ఎలా పెడతారని వాదించారు. ఏసీబీ కోర్టులో ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలపై ఒకానొక దశలో న్యాయమూర్తి అభ్యంతరం వ్యక్తం చేశారు. చెప్పిన అంశాలను పదేపదే ఎందుకు చెబుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. నేరానికి సంబంధించిన ఆధారాలు ఉంటే చూపించండి. రిమాండ్ రిపోర్ట్, కస్టడీ పిటిషన్‌ల సమయంలో చెప్పిన వాదనలే మళ్లీ చెబుతున్నారు. ఈడీ దర్యాప్తు చేసిందని, ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసు ఇచ్చిందని గతంలో చాలాసార్లు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆధారాలు ఉంటే ఇవ్వండి. చెప్పిందే చెబుతుంటే ఎన్నిసార్లు వింటాం అని సీఐడీ తరపున వాదనలు వినిపిస్తున్న పొన్నవోలు సుధాకర్ రెడ్డిపై జడ్జి అసహనం వ్యక్తం చేశారు. వాదనలు వింటున్న సమయంలో కలగజేసుకుని జడ్జి... కేబినెట్ నిర్ణయాన్ని చంద్రబాబుకు ఎలా ఆపాదిస్తారని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డిని ప్రశ్నించారు. కేబినెట్ నిర్ణయం ప్రకారం జీవో ఇచ్చారు.. కానీ జీవోకు వ్యతిరేకంగా ఒప్పందం జరిగిందని పొన్నవోలు బదులిచ్చారు. సోషియో ఎకనామిక్ ఆఫెన్సుల్లో బెయిల్ ఇవ్వొద్దని సుప్రీం తీర్పులున్నాయంటూ ఉదహరించారు. స్కిల్ కేసులో ప్రతి అంశం, ప్రతి తప్పిదం చంద్రబాబు సూచనల మేరకే జరిగిందని పొన్నవోలు వాదించారు. ఈ కేసులో ఏ 37కి డబ్బు ముట్టినట్లుగా ఆధారాలు ఉన్నాయా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. చంద్రబాబు జైల్లో ఉండగానే సాక్షుల్ని ప్రభావితం చేస్తున్నారని బెయిల్ ఇస్తే ఇంకా ప్రభావితం చేస్తారని పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. అయితే జైల్లో ఉన్న వ్యక్తి సాక్షుల్ని ఎలా ప్రబావితం చేస్తారని న్యాయమూర్తి ప్రశ్నించారు. ఏదైనా ప్రభుత్వ స్కీంలో స్కాం జరిగెదే.. హెచ్‌వోడీని బాధ్యుడ్ని చేస్తారా.. ముఖ్యమంత్రిని బాధ్యుడ్ని చేస్తారా అని న్యాయమూర్తి ఏఏజీని ప్రశ్నించారు. ఏఏజీ వాదనలు విన్న తర్వాత విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్లుగా న్యాయమూర్తి చెప్పారు.

# సమర్థవంతంగా కృతిమ గర్భ చట్టం అమలు

**విజయవాడ,అక్టోబర్4(శ్రీచక్ర) :**

ఆరోగ్యవంతులై సంతానోత్పత్తి అవకాశం లేని వారికి మాత్రమే పునరుత్పత్తి మరియు కృతిమ (అద్దె) గర్భం ప్రక్రియను ఉపయోగించాలని మానవాళి ప్రయోజనాల కొరకు రూపొందించిన చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ప్రభుత్వ వైద్యాధికారులు సంతానోత్పత్తి కేంద్రాల వైద్యులకు సూచించారు. పునరుత్పత్తి మరియు కృతిమ (అద్దె) గర్భ చట్టం ఎఆర్‌టి, సర్రోగసీ-2021 అమలుపై బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో వైద్యాధికారులు సంతానోత్పత్తి వైద్యాధికారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది దంపతులు జన్యుపరమైన కారణాల వలన సంతానాన్ని పొందలేక సంతానం కొరకు సంతానోత్పత్తి కేంద్రాలను ఆశ్రయిస్తున్నారన్నారు. సంతాన కేంద్రాలను ఆశ్రయించే వారికి సంతానోత్పత్తి చికిత్సను అందించే క్రమంలో వైద్యులు ప్రభుత్వ నియమనిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సంతానోత్పత్తి కొరకు చికిత్స అందించడంలో ప్రభుత్వం చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. పునరుత్పత్తి మరియు కృతిమ (అద్దె) గర్భ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల పునరుత్పత్తి హక్కులను రక్షించడానికి మరియు సంరక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన చట్టాలో అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఎఆర్‌టి) రెగ్యులేషన్ చట్టం 2021 అత్యంత కీలకమైనదన్నారు. సురక్షితమైన సహాయక పునరుత్పత్తి సాంకేతిక సేవల అందించేందుకు రూపొందించిన చట్టం ద్వారా జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ క్లినిక్‌లు, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ బ్యాంకుల నియంత్రణ పర్యవేక్షణ బాధ్యతను అప్పగించడం జరిగిందన్నారు. జిల్లా సహాయక పునరుత్పత్తి సాంకేతిక మరియు అద్దె గర్భం చట్టం అధారిటీ చట్టం ప్రకారం కృతిమ (అద్దె) గర్భ క్లినిక్‌లు మరియు బ్యాంకుల నియంత్రణను నిరంతరం పర్యవేక్షిస్తూ చట్టానికి లోబడి చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేషనల్ రిజిస్ట్రీ ఆఫ్ బ్యాంక్స్ అండ్ క్లినిక్ ఆఫ్ ఇండియా ప్రకారం క్లినిక్‌లు తప్పనిసరిగా రిజిస్టర్ అయి ఉండాలన్నారు. చట్ట ప్రకారం నేషనల్ రిజిస్ట్రీర్ ద్వారా ఏర్పాటు అయిన క్లినిక్‌లు మరియు బ్యాంకుల వివరాలతో సెంట్రల్ డేటాబేస్‌గా అనుసందానం చేయాల్సి ఉందన్నారు. మానవశక్తి, భౌతిక మౌలిక సదుపాయాలు మరియు రోగనిర్ధారణ సౌకర్యాలు క్లినిక్‌లలో తప్పనిసరిగా ఉండాలని నిర్దిష్ట ప్రమాణాలకు లోబడి ఉన్న క్లినిక్‌లను మాత్రమే రిజిస్టర్ చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ ఐదేళ్లపాటు చెల్లుబాటవుతుందని, నిర్థిష్ట ప్రమాణాలను పాటించే క్లినిక్‌లను మరో ఐదేళ్లపాటు రెన్యూవల్ చేసే అవకాశాన్ని కల్పించాలన్నారు. చట్టప్రకారం నిబంధనలను పాటించని క్లినిక్‌ల రిజిస్ట్రర్లను రద్దు చేసేందుకు వెనుకాడవద్దన్నారు. ఇన్-విట్రో ఫెర్టిలైజేషన్‌తో సహాఅసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ, వంధ్యత్వంతో బాధపడుతున్న అనేక మంది వ్యక్తులకు కృతిమ అద్దె గర్భ ప్రక్రియ ఆశాజనకంగా ఉంటుందని అయితే చట్టపరమైన, నైతిక మరియు సామాజిక సమస్యలను కూడా పరిగణంలోకి తీసుకుని చికిత్సను అందించేందుకు క్లినిక్ నిర్వహకులు కృషి చేయాలన్నారు. అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ సర్వీసెస్‌ను నియంత్రించాల్సిన అవసరం ప్రధానంగా బాధిత మహిళలు మరియు పిల్లలను దోపిడీ నుండి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మల్టిపుల్ ఎంబ్రియో ఇంప్లాంటేషన్ నుండి రక్షించి అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ ద్వారా పుట్టిన పిల్లలకు బయోలాజికల్ పిల్లలకు సమానమైన అన్ని హక్కులను కల్పించేలా చర్యలు తీసుకోవాలి.సహాయక పునరుత్పత్తి సాంకేతికత ద్వారా జన్మించిన పిల్లల ప్రయోజనం కోసం ప్రీ-జెనెటిక్ ఇంప్లాంటేషన్ పరీక్షను నిర్వహించి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కృషి చేయాలన్నారు. పునరుత్పత్తి మరియు కృతిమ (అద్దె) గర్భ క్లినిక్‌లను వైద్య ఆరోగ్య అధికారులు నిరంతరం పర్యవేక్షించి చట్టానికి లోబడి క్లినిక్‌లను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య అధికారిణి డా.యం.సుహాసిని, డిపియంవో డా. నవీన్, వైద్య అధికారిణి డా.వి. పద్మజ, పునరుత్పత్తి మరియు కృతిమ (అద్దె) గర్భ క్లినిక్ వైద్యులు డా. పి ప్రుద్వీ కుమార్, డా కె ప్రియాంక, డా. వి ప్రద్మజ, డా. లత, డా. రమాదేవి, డా. లావణ్య,

కర్నూలు / కడప
https://www.sreechakranews.com
శ్రీచక్ర
గురువారం । అక్టోబర్ । 5 । 2023
Thursday 5 october 2023
email: sreechakratelugu@gmail.com


# గడప గడపకు మన ప్రభుత్వం

## ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**ఓర్వకల్, అక్టోబర్ 4(శ్రీచక్ర)**

పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఓర్వకల్ మండలం ఉప్పలపాడు గ్రామంలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం నన్నూరు గ్రామంలో నిర్వహించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెట్ పీ టీ సీ రంగనాథ్ గౌడ్,ఎంపీపీ తిప్పన్న,కర్నూలు నగర మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి,ఓర్వకల్ మండల జేసిఎస్ కన్వీనర్ లోటర్ భాష,వైఎస్సార్ సీపీ ఓర్వకల్ మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి ఇంకా పలువురు గ్రామ,మండలం మరియు నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,



వాలంటీర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబు కావాలి

## బాబు అరెస్టుపై ప్రజలు ఆవేదన చెందుతున్నారు

## నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడిన టి.జి భరత్

**కర్నూలు, అక్టోబర్ 4(శ్రీచక్ర)**

మన రాష్ట్రం అభివృద్ధి కావాలంటే వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేసుకోవాలని ప్రజలకు చెప్పారు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్. బుధవారం నగరంలోని ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. తాము చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలతో ప్రజల్లో కూడా ఈ విషయంపై చర్చ జరుగుతుందన్నారు. తన వార్డు పర్యటనల్లో చంద్రబాబు అరెస్టుపై ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పటి నుండి 2024 వరకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుందన్నారు. చంద్రబాబు అమరావతిని డెవలప్ చేసుకుందామని హైదరాబాద్ ను వదులుకొని వచ్చారని.. అయితే ఏపీ ప్రజలు 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఓడించి తప్పుచేశారన్నారు. ఇక హైదరాబాద్ లో ఉంటున్న ప్రజలు, ఉద్యోగులు చంద్రబాబుకి మద్దతుగా నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో మంత్రి కె.టి.ఆర్ చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఎంతో అభివృద్ధి చెందిన హైదరాబాద్ వాళ్లకు క్యాపిటల్ సిటీగా ఉంది.. కానీ ఏపీలో మనకు చెప్పుకోవడానికి కూడా రాజధాని లేదని.. అందుకే ఆయన అలా మాట్లాడింటారన్నారు. ఇప్పటికైనా ప్రజలంతా ఆలోచించుకోవాలని.. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే అభివృద్ధితో



పాటు, సంక్షేమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు అబ్బాస్, టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షుడు రాజ్ కుమార్, మహిళా కమిటీ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, కార్పోరేటర్ పరమేశ్, మాజీ కార్పోరేటర్లు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామసభల ద్వారా ఉపాధి పనులు గుర్తింపు

**పెద్దకడబూరు, అక్టోబర్ 4 (శ్రీచక్ర) :**

గ్రామసభల ద్వారా ఉపాధి పనులను గుర్తించడం జరుగుతుందని ఏపీఓ రామన్న అన్నారు. బుధవారం పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి, ముచ్చిగిరి, మేకడోన, కల్లుకుంట, తారాపురం, హెచ్ మురవణి గ్రామాల్లో ఉపాధి పనుల గుర్తింపుపై ఏపీఓ రామన్న ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనులను గుర్తించే నేపథ్యంలో గ్రామసభలలో చర్చించారు. రైతులు తమకు కావాల్సిన పనులను రాయించుకోవచ్చునని ఉపాధి సిబ్బంది తెలిపారు. మేటీలు కూడా మీ గ్రూపులకు కావలసిన పనులను ఖచ్చితంగా రాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శివరాం, ఈసి ఖాదర్ భాష, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, పొదుపు సంఘాల లీడర్లు, ఉపాధి మేట్లు తదితరులు పాల్గొన్నారు.




# జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యం..!

## - ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు ,అక్టోబర్ 4 శ్రీచక్ర;**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామని ప్రొద్దుటూరు వైకాపా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రొద్దుటూరు మండలం దొరసాని పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మూడు వేల రకాల దీర్ఘకాలికమైన వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయబడుతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్ల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దీర్ఘకాలిక వ్యాధులను బిపి,షుగర్,గుండెకు సంబంధం ఉన్నటువంటి వ్యాధులు, క్యాన్సర్ వంటి వాటికి సంబంధించిన తొందరగా కనుక్కొని అన్ని రక్త పరీక్షల ద్వారా సరైన సమయంలో వైద్యం తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామంలో చాలా మందికి టోకెన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో పరీక్షలు జరిపి వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేసినట్లు డాక్టర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ నజీర్ అహ్మద్, జడ్పీ వైస్ చైర్మన్ శారద, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి, సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, మునివర, ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, పాతకోట బలరాం



రెడ్డి, చిన్ని రెడ్డి, శివరామిరెడ్డి, పాతకోట ప్రసాద్ రెడ్డి, పాతకోట శివారెడ్డి, మార్తాల ఓబుల్ రెడ్డి, నాగార్జున రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, యాకోబ్, వైసిపి నాయకులు కార్యకర్తలు ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది సచివాలయం వాలంటీర్లు అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కౌలు ఇవ్వని సర్కార్

**గుంటూరు, అక్టోబరు 4, శీచక్ర;**

అమరావతికి భూములు ఇచ్చిన రైతులపై ఏపీ ప్రభుత్వం పగ సాధిస్తుందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటి వరకూ జరిగినవి కాకుండా చట్ట ప్రకారం ఇవ్వాల్సిన కౌలు కూడా ఇవ్వడం లేదు. రాజధాని నిర్మాణం కోసం తొమ్మిదేళ్ల క్రితం భూములు ఇచ్చిన రైతులకు ప్రతి ఏటా ఇచ్చే వార్షిక కౌలు అందజేయడంలో గత మూడేళ్లుగా తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. అందరూ చిన్న, సన్నకారు రైతులే కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలు లేక.. కౌలు ఇవ్వక.. ప్రభుత్వం అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వక సమస్యలు ఎదుర్కొంటున్నారు. 2016 నుంచి 2019 వరకు ఏటా ఏప్రిల్ నుంచి మే చివరిలోగా వార్షిక కౌలు సొమ్ము రైతుల ఖాతాల్లో జమయ్యేది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2020 నుంచి ఏటా జూన్ నుంచి ఆగస్టులోగా జమ చేస్తూ వచ్చింది. ఈ ఏడాది ఇంత వరకు రైతుల ఖాతాల్లో వార్షిక కౌలు జమ కాలేదు. తమకు కౌలు సొమ్ము రాలేదని కోర్టును ఎవరైతే ఆశ్రయిస్తున్నారో వారికి మాత్రమే కౌలు చెల్లింపులు జరుగుతున్నాయి. కోర్టును ఆశ్రయించిన దాదాపు 2,400 మందికి ఈ ఏడాది వార్షిక కౌలు జమైంది. మిగతా వారికి ఇంతవరకూ జమకాలేదు. కోర్టులో పిటిషన్ వేయగానే సంబంధిత పిటిషన్‌దారులకు కౌలు చెల్లిస్తున్న సిఆర్‌డిఎ అధికారులు... మిగతా వారి గురించి పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. రాజధాని నిర్మాణ నిమిత్తం 2015లో సిఆర్‌డిఎకు భూములు అప్పగించిన 22,736 మంది రైతులకు పదేళ్లపాటు ఏటా పది శాతం పెంచేలా అప్పటి టిడిపి ప్రభుత్వం రాజధాని రైతులకు కౌలు సాయం ప్రకటించింది. మెట్ట భూములకు ఎకరాకు రూ.30 వేలు, మూడు పంటలు పండే జరీబు భూముల రైతులకు ఎకరాకు రూ.50 వేలు కౌలు అప్పటి టిడిపి ప్రభుత్వం నిర్ధారించింది. ఈ మొత్తంపై ఏటా పది శాతం సొమ్ము పెంచి రైతుల ఖాతాల్లో జమయ్యేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తోన్నా, చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ సమీకరణలో 22,736 మంది రైతులు 33,717 ఎకరాల భూములు ఇవ్వగా, వీరికి 2015 నుంచి 2019 వరకు సకాలంలో కౌలు డబ్బులు వారి ఖాతాల్లో జమయ్యాయి. 2020 నుంచి ఏటా జాప్యం జరుగుతోంది. కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వారికి మాత్రమే 2021 నుంచి ఏటా రైతులకు కౌలు సాయం అందిస్తున్నారు. ఈ ఏడాది మేలో ఇవ్వాల్సిన కౌలు సొమ్ము ఇంతవరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదు. జీవో జారీ చేశామని ఓ సారి.. సీఎఫ్ఎంఎస్‌లో ఉన్నాయని మరోసారి వాదనలు వినిపించి మూడు, నాలుగు వారాల వాయిదా కోరుతున్నారు ప్రభుత్వ లాయర్లు. ఆ తర్వాత కూడా కోర్టును ఆశ్రయించిన వారికే ఇస్తున్నారు. గత రెండేళ్లుగా అసైన్డ్ రైతులకు కూడా కౌలు పరిహారం నిలిచిపోయింది. 29 గ్రామాల్లో మూడు వేల మంది అసైన్డ్ రైతులు ఉన్నారు.

# పీకలబెట్టలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**పెద్దకడబూరు, అక్టోబర్ 4 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద ఎంఎల్ హెచ్పీ ఆవంతిక బుధవారం ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి సర్వే చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మూకిరెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు అనారోగ్య సమస్యలతో బాధ పడకూడదని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి, ఉప సర్పంచ్ నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు హనుమాపురంకు ఎమ్మెల్యే రాక



**పెద్దకడబూరు, అక్టోబర్ 4 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో నేడు అనగా గురువారం ఉదయం 10 గంటలకు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి హాజరుకానున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి బుధవారం విలేకరులకు తెలిపారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామంలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభం చేస్తారని తెలిపారు. కావున మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పర్యటనను జయప్రదం చేయాలని కోరారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

## శాసనసభ బీసీ కమిటీ చైర్మన్ గా పలు కార్యక్రమాలలో పాల్గొన్న రమేష్ యాదవ్



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 4శ్రీచక్ర:**

తిరుపతి పర్యటన నిమిత్తం బుధవారం తిరుపతి విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బీసీ కమిటీ చైర్మన్ రమేష్ యాదవ్ కి జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు.ముందుగా ఆయన బిసి కమిటీ సభ్యులు, అధికారులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం తిరుపతి జిల్లాలోని బీసీ సంఘాల ప్రతినిధుల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. వంశీ కృష్ణ యాదవ్ గారు మరియు ఇతర కమిటీ సభ్యులు కార్యక్రమంలో వున్నారు. ఆ తరువాత తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో బీసీ ల రిజర్వేషన్లు, బీసీ లకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ వెంకట రమణ రెడ్డి, ఇతర జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. బిసికమిటీ సభ్యులు వంశీ కృష్ణ యాదవ్ ఇతర కమిటీ సభ్యులు , అధికారులు పాల్గొన్నారు.

# జంతు సంరక్షణ మన అందరి బాధ్యత. చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

**శ్రీచక్ర, కనిగిరి**

జంతు సంరక్షణ మనందరి బాధ్యత అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ జంతు దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కనిగిరి పట్టణ పరిధిలోని టకారిపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఉర్దూ పాఠశాల నందు విద్యాశాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు జంతు సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ అడవులను రక్షిస్తూ అంతరించిపోతున్న జంతువులను కాపాడుకుంటూ జీవవైద్య పరిరక్షణలో భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షకుడుగా ఖ్యాతిగడించిన సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అసిస్ పండుగ సందర్బంగా ప్రతి యేటా అక్టోబరు నాలుగో తేదీని అంతర్జాతీయ జంతు దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు.అలా మానవుడికి జంతు జలానికి మధ్య గల అభినవభవ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియజేస్తుందని అన్నారు. విచక్షణ రహితంగా అడవులను నరుకుతూ వాటి తావులను మంచినీటి వనరులను విచక్షణ రహితంగా ధ్వంసం చేస్తున్నాం అందుకే అడవి జంతువులు గ్రామంలోకి పట్టణాలకు వస్తున్నాయని విధ్వంసం సృష్టిస్తున్నాయని తెలిపారు. ఈరోజును జంతు ప్రేమికుల దినోత్సవం కూడా అంటారని తెలిపారు. అందుకే అడవులను పరిరక్షించుకోవాలని జీవవైద్యాన్ని కాపాడుకోవడానికి ఇరివిగా మొక్కలు నాటాలని అవగాహన కలిగించారు. పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ భారత పార్లమెంటు రూపొందించిన జంతువుల పట్ల క్రూరత్వం నివారణ చట్టం సెక్షన్ 11-ఒకటి నుండి ఓ ప్రకారం జంతువులను వేటాడడం,స్వాధీనం లేదా పట్టుకోవడం ఏ జంతువునైనా అవయవం తొలగించడం లేదా చంపడం వంటి అనేక ఇతర క్రూరమైన చర్యలకు బాధ్యులైన వారిని చట్టం ద్వారా శిక్షిస్తారని అన్నారు.వీధి జంతువులను చంపడం చట్ట విరుద్ధం అని వీధి



జంతువులు విసుగు కలిగిస్తే స్థానిక సంస్థలకు సమాచారం ఇవ్వాలని అన్నారు.భారత శిక్షా స్మృతి సెక్షన్ 428,429 ప్రకారం జంతువులను భయపెట్టడం గాయపెట్టడం చట్ట విరుద్ధం అని జంతువుల పట్ల మరింత మానవీయంగా ప్రవర్తించడం ఈ స్ఫూర్తిని భావితరాల వారికి తెలియజేయడం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం దీవెన, ఉపాధ్యాయులు ఎస్.డి షహనాజ్, ఐ. లక్ష్మి,అంగన్వాడీ టీచర్ ఎస్ కె చాషీద్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ బొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడిపాటి భవ్య శ్రీ జన్మదిన వేడుకలు



**శ్రీచక్ర, కనిగిరి**

కనిగిరి పట్టణంలో గుడిపాటి భవ్య శ్రీ జన్మదిన వేడుకలు కొత్తూరు మానసిక దివ్యాంగుల కళాశాల స్కూల్ లో ఘనంగా బుధవారం జర్నలిస్ట్ వీరనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ వీరనారాయణ మాట్లాడుతూ మానసిక వికలాంగులు పిల్లల మధ్య తన కుమార్తె భవ్య శ్రీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందకరమని అన్నారు. అనంతరం పాప జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పిల్లలకు కేక్ పంపిణీ చేశారు. మానసిక స్కూల్ పిల్లలందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ వీరనారాయణ కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసిన బిజెపి ఇంచార్జ్ పి.వి



**శ్రీ చక్ర మార్కాపురం**

వాటర్ ట్యాంకులు అందజేసిన పివి కృష్ణారావు పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో గల బిసి హాస్టల్ సిబ్బంది మరియు విద్యార్థుల అభ్యర్థన మేరకు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు బుధవారం సాగర్ నీరు అందించడంతోపాటు 750 లీటర్లు నిలువ నిలిచే నీటి ట్యాంకును హాస్టల్ కు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ గతంలో హాస్టల్ను తనిఖీ చేసిన సమయాన విద్యార్థులు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నామని నా దృష్టికి తీసుకురావడంతో నేడు నా సొంత నిధులతో మంచినీటి ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుధాకర్, మహిళా నాయకురాలు మధ్యల లక్ష్మీదేవి, సాయి షేక్ మహబూబ్ బాషా, రవి, కరీం బాషా, మాజీ సైనికుల వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, జనరల్ సెక్రటరీ శేష సాయి, ఎంవి నారాయణరెడ్డి, శ్రీనివాసులు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి నార చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు కు నిరసనగా రిలే నిరాహార దీక్షలు

**శ్రీచక్ర మార్కాపురం**

ఇక ప్రజాక్షేత్రంలోని తేల్చుకుంటాం మాజీ ఎమ్మెల్యే కందుల ఆంధ్రప్రదేశ్. మాజీముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మార్కాపురం పట్టణంలో గత 22 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఈరోజు చివరి రోజుకు చేరుకున్నాయి. చివరి రోజు మార్కాపురం పట్టణ మండల తర్లుపాడు మండలాల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ గత 26 రోజుల నుండి పొలాల్లో ఎన్ని పనులు ముమ్మరంగా ఉన్నకూడా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, సిపిఐ సిపిఎం, హమ్ ఆద్మీ పార్టీ ల సహకారంతో ప్రతిరోజు రిలే నిరాహార దీక్షలు నిర్వహించటం అభినందనీయమని ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసారు.ఇక రేపటినుండి ప్రతి గ్రామంలో వార్డులో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరిగి పాంప్లెట్లు పంచుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి మరియు వైసిపి ప్రభుత్వ అరాచకాలను ప్రతి ఒక్కరికి తెలియజేస్తాము అని, వాలంటీర్ వ్యవస్థ, పోలీసు వ్యవస్థ లను అడ్డం పెట్టుకొని వైసిపి చేస్తున్న నిరంకుశ విధానాలను ఎండ కట్టాలిఅని ఇకనుండి ప్రతి తెలుగుదేశం కార్యకర్త పార్టీ కోసం సమయం వెచ్చించాలని వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ ని చిత్తూచితుగా ఓడించి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలకు ప్రజలు పట్ట%శీ% కట్టడానికి సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు.



# అన్యాక్రాంతమైన భూములను పేదలకు పెంచాలి- బడుగు వెంకటేశ్వర్లు

**శ్రీచక్ర- హనుమంతునిపాడు**

హనుమంతునిపాడు మండలం పెద్ది వెంకటయ్యపల్లి, అగ్రహారం రెవిన్యూ గ్రామాలలో అన్యకాంతమైన ప్రభుత్వ భూములను ఉన్నతాధికారులు విచారించి స్వాధీన పరుచుకొని పేదలకు పంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెద్ది వెంకటాయపల్లి గ్రామ సర్వేనెంబర్ 1 లో 538 ఎకరాల భూ కుంభకోణం వెలుగులోకి రావడంతో గ్రామంలోకి వెళ్లి అన్యాక్రాంతమైన సర్వే నెంబరును ప్రత్యక్ష పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేనెంబర్ ఒకటి తో పాటు ఇంకా అనేక సర్వే నెంబర్లలో బినామీ పట్టాలు స్థానికేతరులు పేరుతో మంజూరు చేశారని స్థానికేతర్ల బినామీ పట్టాలను రద్దు చేయుటకు ఉన్నతాధికారులు ప్రత్యక్ష జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో సుమారు 150 కుటుంబాలు ఉండగా నేటికీ 70 కుటుంబాల వరకు భూమిలేని పేదలు ఉన్నారని వీరందరికీ అన్యాక్రాంతమైన భూమిని ప్రభుత్వం పేదలకు పంచాలని విజ్ఞప్తి చేశారు. అన్యాక్రాంతమైన భూమి ని బినామీ పేరుతో ఉన్న పట్టా భూముల్లో జామాయిల్ సాగు చేస్తున్నారని దీంతోపాటు మరో 100 ఎకరాలు గ్రేజిన్ పోరంబోకు ఆక్రమించారని రాజకీయాలకతీతంగా అధికారులు జోక్యం చేసుకొని ప్రతి సర్వే నెంబరును పరిశీలించి అన్యాక్రాంతమైన భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉన్నతాధికారులపై ఉన్నదన్నారు. స్థానిక నివాసులు పేదలకు మాత్రం సాగు భూమి లేక ఉపాధి కోసం వలసలు పోతున్నారని వెలుగొండ ప్రాజెక్టు ప్రధాన కాలువ వెలుగొండకు పక్కనే ఉన్న ఈ భూమిని



కొంతమంది దళారులు అక్రమంగా విక్రయించే ప్రయత్నం చేస్తున్నారని స్థానిక పేదలు మా దృష్టికి తీసుకు వచ్చినట్లు వీరు తెలిపారు.ప్రభుత్వం జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి అన్యాక్రాంతమవుతు న్న భూమిని స్వాధీనం స్పర్చుకొని బినామీ పట్టాలు రద్దు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళనకు స్థానిక పేదలతోటి దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కత్తి ఏబు, ఎస్కేలు, నెహెమియా పాల్గొన్నారు.

# డిపి చాక్లెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కి అనుబంధ సంస్థ అయినటువంటి డిపి కోకోవా ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించిన సీఎం జగన్మోహన్ రెడ్డి గారు

రూ. 170కోట్లతో అదనపు యూనిట్ ఏర్పాటు

ప్రత్యక్షంగా, పరోక్షంగా 650 మందికి పైగా ఉపాధి

ఏడాదికి 40వేల మెట్రిక్ టన్నుల కోకోవా ప్రొడక్ట్ ఉత్పత్తులు.

**వరదయ్యపాలెం, అక్టోబర్4( శ్రీ చక్ర).**

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాళెం మండలం కంచరపాళెం సమీపంలో ఏర్పాటైన డీపీ కోకోవ యూనిట్ ఉత్పత్తుల ప్రారంభోత్సవంను బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవం చేశారు. గతంలో ఏర్పాటైన డిపి చాక్లెట్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమకు అనుబంధ సమస్త డిపి కోకోవా ప్రైవేట్ లిమిటెడ్ చాక్లెట్ కి తదితర అవసరాల కోసం ఉపయోగించే కోకోవ మాస్, కోకోవ పౌడర్, కోకోవ బటర్ తయారీ కోసం పరిశ్రమ నెలకొల్పింది. ఈ సందర్భంగా వర్చువల్‌గా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పరిశ్రమ ఛైర్మన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. రూ. 170కోట్లతో నిర్మించిన ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 650 మందికి పైగా ఉద్యోగాలు రానున్నట్లు తెలిపారు. అలాగే ఏడాదికి 40వేల మెట్రిక్ టన్నుల కోకోవా ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. శ్రీసిటీ సమీపంలో ఏర్పాటైన ఈ అదనపు యూనిట్ నాలుగవ పరిశ్రమగా డీపీ గ్రూప్ ఖాతాలోకి చేరిందని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 75 శాతం స్థానికులకు ఉద్యోగాల కల్పనను తూచా తప్పకుండా పాటిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఎంతో వెనుకబడిన సత్యవేడు నియోజకవర్గంలో రైతులకు అనుబంధమైన ఆహార పదార్థాల తయారీ యూనిట్ను నెలకొల్పడం అభినందనీయమని, ఇందుకు చొరవ చూపిన డీపీ కోకోవ పరిశ్రమ ఛైర్మన్ దుర్గాప్రసాద్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. పరిశ్రమ అభివృద్ధికి అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రోత్సాహాన్ని ఇస్తామని భరోసానిచ్చారు. ముందుగా పరిశ్రమ ప్రాంగణంలో ముఖ్యమంత్రి వర్చువల్ కార్యక్రమం వీక్షించేందుకు ఏర్పాటు చేసిన సభావేదిక వద్ద సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని, పరిశ్రమ కంపెనీ డైరెక్టర్ మాధురి, కంపెనీ ఆపరేషన్స్ హెడ్ సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పరిశ్రమ ప్రారంభోత్సవానికి సంబంధించి శిలాఫలకాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గౌరిశంకరరావు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్



దయాకర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, వైస్ ఎంపీపీ పద్మావతి, సర్పంచులు శ్రీధర్ రెడ్డి (అరుదూరు), జ్యోతి (వరదయ్యపాళెం), శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టు బోర్డు మెంబర్ పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, పరిశ్రమ హెచ్‌ఆర్ మేనేజర్ శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం

ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబరు 5న ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో విద్యాలయాలలో వేడుకగా నిర్వహిస్తారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని 1994వ సంవత్సరం నుండి అక్టోబరు 5 నుండి జరుపుతున్నారు.అంతర్జాతీయ విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 1966 సెప్టెంబర్ 21 నుండి 15 రోజుల పాటు పారిస్‌లో ఉపాధ్యాయుల పరిస్థితిపై ప్రత్యేకంగా అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. అనేక దేశాలు, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ, వివిధ ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఉపాధ్యాయుల హోదా పెంచడానికి వారి హక్కులు, బాధ్యతలకు సంబంధించి కొన్ని నిర్దిష్ట సిఫారసులతో సమగ్రమైన పత్రాన్ని ఆమోదించింది. 'స్టేటస్ ఆఫ్ ది టీచర్స్' పత్రాన్ని ఆమోదించిన అక్టోబరు 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి, సదరు సిఫార్సుల అమలును ప్రతిఏటా సమీక్షించాలని నిర్ణయించింది. ఈ రోజున ఒక విద్యా సంస్థలో పనిచేసే ఉపాధ్యాయులు లేక పలు విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులు ఒకచోట సమావేశమై తమ భవిష్యత్ తరాలకు కావలసిన ఏర్పరుచుకోవాల్సిన పలు అంశాలపై చర్చిస్తారు. ఇందుకోసం తమ అందరి మద్దతుతో హామీలను పొందేందుకు సన్నద్ధమవుతారు. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవంనే కొన్ని దేశాలలో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నారు.

# రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జూనియర్ అసిస్టెంట్ సుభాని

**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలంలోని గువ్వడి, కా చెరువు గ్రామ పంచాయతీలోని గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కా చెరువు గ్రామ రెవెన్యూ సదస్సులో జూనియర్ అసిస్టెంట్ సుభాని పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హరి నారాయణ ఆదేశాల మేరకు కందుకూరు సబ్ కలెక్టర్ సూచనల మేరకు గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి ప్రధాన ఉద్దేశం గ్రామంలోని భూమి లేని నిరుపేదలకు భూపట్టాలు మంజూరు చేయాలని ఉద్దేశంతో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక గ్రామ సచివాలయంలో వైసీపీ నాయకులు మందలపు తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో అన్ని వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ ఓసి ప్రజలు అర్హత కలిగిన లబ్ధిదారులు భూ పట్టాలు మంజూరు కొరకు గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అధికారులకు వినతి



పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఆంటోనీ వీఆర్ఏ తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు నేదురుమల్లి పద్మనాభరెడ్డి కన్నుమూత

**శ్రీచక్ర వాకాడు**


ప్రముఖ గాంధేయవాది, స్వాతంత్ర్య సమరయోధులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి సోదరులు నేదురుమల్లి పద్మనాభ రెడ్డి కన్నుమూశారు. నెల్లూరుజిల్లా వాకాడులోని వారి స్వగృహంలో బుధవారం తుది శ్వాస విడిచారు. హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘాన్ని స్థాపించిన పద్మనాభరెడ్డి వేల మంది దళిత పిల్లలకు ఉచితంగా విద్యను అందించారు. ప్రస్తుతం కొనసాగుతున్న %చీదీఖ=% విద్యా సంస్థలు ఈ సంఘం ఆధ్వర్యంలోనే ఏర్పడ్డాయి. అన్న నేదరుమల్లి జనార్ధన్ రెడ్డి బ్రతికి ఉన్నంత కాలం ఆయనకు చేదోడు వాదోడుగా ఉన్న పద్మనాభరెడ్డి జనార్ధన్ రెడ్డి మరణానంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తర్వాత వయస్సు పైబడ్డ కారణంగా ఇంటికే పరిమితమయ్యారు. వృద్ధాప్యం, ఆరోగ్య సమస్యల కారణంగా బుధవారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం తెలియజేశారు.



# గ్రంథాలయంను తనిఖీ చేసిన జిల్లా అధికారి

**శ్రీ చక్ర మర్రిపాడు**

మర్రిపాడు మండల కేంద్రంలోని గ్రంథాలయాలమను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కుమార్ రాజా వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం నాడు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచినారు. మెంబర్ షిప్,రీడర్ షిప్ పెంపు కొరకు కృషి చేయాలని అధికారికి సూచించారు. 2022-23సం,, నికి గాను గ్రంథాలయానికి 890 కొత్త పుస్తకాలను సరఫరా చేశామని ఇంకా నిరుద్యోగ, పోటీ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఆన్ డిమాండ్ ద్వారా వారు కోరిన పుస్తకాలు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాలకు భవనం ఉరిసి పుస్తకాలు తుడుస్తున్నాయని తెలిపారు. గ్రంథాలయ భవనం మరమ్మతులు కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా గ్రంథాలయ అధికారిని కోరారు. గ్రంథాలయ సెస్ విషయంలో మండల స్థాయి మండల అధికారులను కలుస్తూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రంథాలయ ఇన్చార్జ్ అధికారి డి నారాయణరావు, కే.ఎన్.పల్లి బి డి సి ఎల్ నిర్వాహకురాలు బి.ప్రభావతి పాల్గొన్నారు.



# చంద్రన్న వెంటే నడుద్దాం.. చంద్రన్న ఆశయంతో అడుగులు వేద్దాం..

**ప్రత్తిపాడు: అక్టోబర్ 4 ( శ్రీ చక్ర)**

చంద్రన్న వెంటే నడుద్దాం.. చంద్రన్న ఆశయంతో అడుగులు వేద్దాం.. ఆయన విడుదల అయ్యేవరకు పోరాటం కొనసాగిద్దామని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కి నిరసనగా మా నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల రూపంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 22వ రోజు రౌతులపూడి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరం లో మాజీ మంత్రి వర్యులు చిక్కాల రామచంద్రరావు, నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణ బాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా,దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలపటం జరిగింది. అనంతరం 22వ రోజు రిలే నిరాహార దీక్ష లో కూర్చున్న రౌతులపూడి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప జేయటం జరిగింది. ఈ రిలే దీక్షా శిబిరంలో పైలసాంబశివరావు,తమరాల సత్యనారాయణ,
ఇతంశెట్టి సూర్య భాష్కర బాబు,
సింహాద్రి సూర్యనారాయణ,
జట్లా రాజా,పసగడుగుల రమణ,



పారుపాక వర్మ,సోమరౌతు రవి,
పాసిల సూరిబాబు,నల్లమిల్లి రవి,
పైడిపాల సత్తిబాబు, తదితరులు ఉన్నారు.

# ఏపీ రాష్ట్ర అంచనాల కమిటీ సభ్యునిగా ఎమ్మెల్యే పర్వత..

**ప్రత్తిపాడు: అక్టోబర్ 4 ( శ్రీ చక్ర)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంచనాల కమిటీ ఏర్పాటు చేయడం అందులో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ను నియమించడం తో మెట్ట ప్రాంతంలో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కమిటీలో 12 మంది సభ్యులను ఎంపిక చేయగా తొమ్మిది మంది శాసనసభ నుండి ముగ్గురు శాసనమండలం నుండి ప్రార్థించి ఊహించే విధంగా ఈ కమిటీని సభాపతి నియమిస్తారని తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో ప్రత్తిపాడు నుండి ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ ఒక సభ్యునిగా ఎన్నుకోవడం చాలా గర్వకారణం అని ఎమ్మెల్యే పర్వతను అభినందించారు. ఈ కమిటీ సభ వారిచే ప్రత్యేకంగా నియమించబడి అంచనాలను పరిశీలించుటకు ఒక అంచనాలను కమిటీకి ఏర్పాటు చేసి కమిటీ తిరిగి ప్రభుత్వానికి తెలిపే కమిటీని ఈ అంచనాలు కమిటీ అయితే అంచనాలు విధానము కనుగుణంగా పునర్వ్యవస్థీకరణ సమర్థితులను పరిపాలన సంస్కారంలోనూ అభివృద్ధి అంచనాలు ఏ నమూనాలో శాసనసభకు సమర్పించాలో సూచించుట ఈ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కమిటీలో ఎమ్మెల్యే పర్వతకు స్థానం లభించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత కృతజ్ఞతలు తెలిపారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు పరిశీలించిన..ఎంపీడీవో, మండల వైద్యాధికారి కరిష్మా



**శ్రీ చక్ర ఉదయగిరి వరికుంటపాడు**

వరికుంటపాడు మండలములోని రామాపురం గ్రామ సచివాలయ పరిధిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభుదాసు ఆద్వర్యంలో అక్టోబర్ 05 తేదీన అనగా నేడు గురువారం జరుగబోవు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాట్లను మండల ఎంపీడీవో చేవూరి శ్రీదేవి బుధవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఐదవ తేదీన నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. గ్రామంలోని ప్రజలకు సచివాలయ వాలంటీర్లు, ఆశా వర్కర్లు, హెల్త్ కార్యకర్తలు,ఎయన్ఎం లు, మీ వద్దకు వచ్చి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,ఎ ఎన్ ఎం లు, హెల్త్ కార్యకర్తలు పి. హెచ్. సి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాయకుదురు లో కళాశాలల ఏర్పాటు విద్యార్థినుల అదృష్టం..

గ్రామ సర్పంచ్ గడ్డం భారతి భాస్కరరావు.



**వీరవాసరం,, అక్టోబర్ 4 శ్రీ చక్ర**

రూరల్ ఏరియాలలో కళాశాల ఏర్పాటు చేయడం విద్యార్థినులకు ఒక వరమని, వారి ముంగిట్లోనికే కళాశాలల విద్య రావడం అదృష్టమని రాయకుదురు గ్రామ సర్పంచ్ గెటడ్డం భారతి భాస్కర రావు అన్నారు. మండలంలోని రాయకుదురు ఉన్నత పాఠశాల మరియు మహిళా జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గెడ్డం భారతి భాస్కరరావు మాట్లాడుతూ పదవ తరగతి తరువాత దూర ప్రాంతాలకు వెళ్లే వీలుగాక చాలామంది మానివేసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం రూరల్ ప్రాంతాల్లో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం వల్ల ఎందరో విద్యార్థులు ఇంటర్ విద్య చదువుకోవడానికి ఆస్కారం ఏర్పడిందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఎంతగానో రుణపడ్డామన్నారు. అనంతరం పాఠశాల లో పనిచేసి రిటైర్ అయిన ఉపాధ్యాయులు కె వీరభద్రరావు ఆర్థిక సహాయంతో విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులను అందజేశారు. శివదేవుని చిక్కాల శ్రీ రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థినులకు బ్యాగులు మరియు నోట్ పుస్తకాలు ఆహుతులు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నరసింహారావు, వరప్రసాద్, కె వీరాస్వామి, సుబ్బరాజు, గురుమూర్తి, మెంటే అరుణ, జి ఘట్కర్, అంగర వేణు, రవికుమార్, కిరణ్, చంద్రరావు, కే సూర్య వాణి, దుర్గా లక్ష్మి, ఆర్ కే డి బి కుమారి, తులసి ప్రదీప్ కుమార్, వి శేఖర్, కే వి డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కె ఆర్ ప్రిన్సిపల్ గా డాక్టర్ మురళీకృష్ణంరాజు, డైరెక్టర్ గా డాక్టర్ ఎం జగపతి రాజు బాధ్యతల స్వీకరణ

**భీమవరం అక్టోబర్ 4బీ శ్రీ చక్ర**

భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ గా డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపాల్ గా డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. కళాశాల పాలకవర్గం ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు డైరెక్టర్, ప్రిన్సిపాల్ ను అభినందిస్తూ జాతీయస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా పేరుపొందిన ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఖ్యాతి మరింత పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. యాజమాన్యం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల నూతన ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, నూతన డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజులు మాట్లాడుతూ తమను ఎంపిక చేసిన కళాశాల పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల అధ్యక్షులు సాగి ప్రసాదరాజు, సెక్రటరీ అండ్ కస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మలు తమపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి కళాశాలకు యాజమాన్యానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల వివిధ విభాగాల హెడ్స్ ,డేన్స్, టీచింగ్ నాన్ టీచింగ్, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జగపతి రాజు, మురళీ కృష్ణంరాజులకు శుభాకాంక్షలు తెలిపారు.



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
రాజమండ్రి/ తిరుపతి

# అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప వరం..



**ప్రత్తిపాడు అక్టోబర్ 4 ( శ్రీ చక్ర )**

అన్ని దానములలోనూ అన్నదానం గొప్ప కార్యక్రమం అని అన్నం పరబ్రహ్మ స్వరూపంతో సమానమైన కార్యక్రమంగా భావించి ప్రతి ఒక్కరూ అన్నదాన కార్యక్రమాలను ప్రోత్సహించాలని క్వారీ సొసైటీ బిల్డింగ్ కొండవీధి వినాయక కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సుమారు 11 రోజులు చవితి ఉత్సవాలు అనంతరం భక్తులు ప్రజలు పలువురు ప్రముఖులు ప్రోత్సాహంతో భారీ ఎత్తున గణనాథుని అన్న ప్రసాదము కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు గ్రామంలోని సుమారు 6000 మంది ప్రజలు ఇతర గ్రామాలు బయట రవాణా చేసుకునేవారు సుమారు 2000 మంది పైగా హాజరయ్యారు. అలాగే మహిళలకు వేరుగా భవాని భక్తులకు వేరుగా అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన వారి అందరికీ కనువిందు అయిన ఆహారాన్ని అందించి మంచి చక్కని భోజనం సదుపాయం ఏర్పాటు చేసిన కమిటీకి స్థానికులు పెద్ద ఎత్తున కృతజ్ఞతలు తెలిపారు. కనీ విని ఎరిగిన రీతిలో ఉత్సవ కమిటీ అనేక రకాల వంటకాలతో అన్నసంతర్పణ చేసి ప్రత్యేక ఆకర్షణగా సొసైటీ బిల్డింగ్ కమిటీ నిలిచింది.

# శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా పివి రత్నం, రాష్ట్ర కమిటీ సభ్యుడుగా నందా మెడికల్స్



**శ్రీకాళహస్తి అక్టోబర్ 4 ( శ్రీచక్ర ) :**

శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా పివి రత్నం, రాష్ట్ర కమిటీ సభ్యుడుగా నందా మెడికల్స్ నరసింహులు అభినందనలు తెలిపిన శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ సీమాంధ్ర డ్రగ్స్ డీలర్ అసోసియేషన్ ( ఏపీ స్టేట్) ఎన్నికల ఆదివారం తిరుపతి లో జరిగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగింది . తిరుపతిలో ఉన్న గెలాక్సీ మెడికల్ అధినేత పివి రత్నంగారిని రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ మెంబర్గా శ్రీకాళహస్తి నందా మెడికల్ నరసింహులు ఎన్నుకోవడం జరిగింది. ఈ శుభ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా డ్రగ్ అసోసియేషన్ ట్రెజరర్ నరసింహులు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి, నాయుడుపేట పట్నంలోని మెడికల్ షాప్ ఓనర్లు పై కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రస్థాయిలో ఎన్నుకోబడిన అధ్యక్షులు మరియు ఎగ్జిక్యూటివ్ నెంబర్ కి అభినందనలు తెలిపారు. ముందుగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం తరపున ఆశీర్వాదం మరియు తీర్థ ప్రసాదాలు అందించారు, అనంతరం మెడికల్ షాప్ ఓనర్ల చేతుల మీదుగా పూలమాల ,సాల్వాలతో అభినందించారు. రాష్ట్ర అధ్యక్షులు పీవీ రత్నం మాట్లాడుతూ.... నా మీద నమ్మకం పై అవకాశం ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సీమాంధ్రలోనే అన్ని మెడికల్ షాప్ ప్రభుత్వ విధివిధానాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు. నందా మెడికల్స్ నరసింహులు మాట్లాడుతూ.... రాష్ట్రస్థాయి సభ్యునిగా అవకాశం ఇచ్చినందుకు రత్నం గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా మెడికల్ షాప్ లోని ప్రతి ఒక్కరు తప్పక ప్రభుత్వ విధి విధానాలు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు.

# శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం లో రిలే నిరాహార దీక్ష

**శ్రీకాళహస్తి అక్టోబర్ 4 ( శ్రీచక్ర ) :**




శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయం లో రిలే నిరాహార దీక్ష శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ దీక్ష లో పాల్గొని సంఘీభావం తెలిపిన జనసేన నేతలు , చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ ని ఖండించిన నేతలు జనసేన, టీడీపీ కలిసి పొట్టి చేయడం శుభపరిణామమని తెలిపిన సుధీర్ రెడ్డి .శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో... దీక్షా శిబిరానికి భారీగా చేరుకున్న టీడీపీ శ్రేణులు... సంఘీభావ నినాదాలతో హొరెత్తిన పార్టీ కార్యాలయం ఈ కార్యక్రమం లో రాష్ట్ర పార్లమెంట్ మండల పట్టణ , గ్రామ , వార్డు ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలి

ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోండి

ప్రజారోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

నేను కూడా చద్దన్నం, బెల్లం ముక్క తిని పెరిగినవాడినే

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం, అక్టోబర్ 4 శ్రీ చక్ర**

ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. వీరవాసరం మండలం కొణితివాడ గ్రామపంచాయతీ పరిధిలోని గవరపాలెం లో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యత కల్పించి వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో 3 వేల 500 వ్యాధులకు పైగానే కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ప్రజలకు వైద్యాన్ని మరింతగా దగ్గర చేసేందుకు వైయస్సార్ హెల్త్ క్లినిక్లను ఏర్పాటు చేసి స్థానికంగానే ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కరోనా సమయంలో కూడా కరోనా కు దాని అనుబంధ వ్యాధులకు ఉచితంగా వైద్యాన్ని అందించడంతోపాటుగా నేడు డెంగ్యూ లాంటి వ్యాధికి కూడా ఉచితంగా వైద్యాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రజలు ఆరోగ్యశ్రీ కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్ళినప్పుడు అక్కడ ఉన్న ఆరోగ్య మిత్రలను సంప్రదించి తమకున్న అనారోగ్యానికి సంబంధించి ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుందా లేదా అనేది కచ్చితంగా తెలుసుకుని ఆరోగ్య శ్రీ పథకం అమలు అయ్యే ఆసుపత్రులకు వెళ్లి ఉచితంగా వైద్య సేవలు పొందాలని అన్నారు. కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకం అమలులో ఉన్నప్పటికీ రోగులను తప్పుదోవ పట్టించి వారికున్న వ్యాధులు ఆరోగ్యశ్రీ పథకంలోకి రావడం లేదని, రోగుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని



దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ఏర్పాటు చేశారని, ముందుగానే ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని ఈ శిబిరాలలో ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటుగా అవసరమైన మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎవరికైనా అనారోగ్య సమస్య తీవ్రంగా ఉంటే అటువంటి వారిని గుర్తించి ఆరోగ్యశ్రీ ఉన్న ఆసుపత్రులకు వారిని తీసుకెళ్లి వైద్య సేవలు అందించే బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుందని అన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలను, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఆయన కోరారు. ఇదే సమయంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఆన్లైన్లో కూడా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇటీవల అమలు జరిగిన జగనన్న సురక్ష పథకంలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవసరమయ్యే ప్రతి సర్టిఫికెట్ను కూడా అందించడం జరిగిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. కాగా ప్రజల్లో సంపాదన పెరగాలని తద్వారా రాష్ట్రంలో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలుంటాయని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించి ప్రజలకు అవసరమయ్యే ప్రతి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా లక్ష నుండి 5 లక్షల వరకు మేలు జరిగే విధంగా పాలన చేస్తున్నారని



అన్నారు. చిన్నప్పుడు నేను కూడా చద్దన్నం, బెల్లం ముక్క తిని పెరిగిన వాడినేనని, ఇది తిన్నంత మాత్రాన మనకు ఏమి కాదని, కానీ ప్రతి కుటుంబం ఆర్థికంగా నిలబడాలంటే సంపాదన ఉండాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు.

**డాక్టర్ అవతారమెత్తిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**


గవరపాలెం లో జరిగిన జగన అన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అక్కడున్న ప్రజలతో మాట్లాడారు. ఈ గ్రామంలో ఎక్కువ మందికి బీపీ షుగర్ ఎక్కువగా ఉందని వైద్యులు చెబుతున్నారని, ప్రజలు పంచదార వాడకాన్ని, మసాలా వాడకాన్ని తగ్గించుకుంటే ఈ రెండు వ్యాధుల నుండి బయటపడవచ్చు అని సూచించారు. అదే మాదిరిగా 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి సెట్టి లక్ష్మి, ఉప సర్పంచ్ నాగరాజు శ్రీనివాసరాజు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు తాసిల్దార్ ఎం సుందర్రాజు ఎంపీడీవో లక్ష్మి,, అండలూరు బ్యాంక్ చైర్ పర్సన్ మానుకొండ ప్రదీప్ కుమార్ రాయకుదురు సొసైటీ చైర్ పర్సన్ కట్ రెడ్డి రాంబాబు, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ, తోకలపూడి గ్రామ సర్పంచ్ వీరవిల్లి శ్రీనివాసరావు వైసీపీ నాయకులు కడలి ధర్మారావు గూడూరు ఓంకారం, చవ్వాకుల సత్యనారాయణ నూకల కనకారావు పోలిశెట్టి సత్యనారాయణ బీసెట్ కోటేశ్వరరావు, నాగరాజు గోపిరాజు, పంచాయతీ కార్య దర్శి బి. వసంత వాణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష శిభిరాలకు వైద్యుల సహకారం ఎంతో అవసరం

– జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**భీమవరం అక్టోబర్ 4 శ్రీ చక్ర**

ఆరోగ్య సురక్ష శిభిరాలకు వైద్యుల సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆరోగ్య సురక్ష క్యాంపుల నిర్వహణ, సేవలుపై ఐఎంఎ ప్రతినిధులు, వైద్య శాఖ అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య శిభిరాలకు ప్రత్యేక వైద్య నిపుణుల సహకారం ఎంతైనా అవసరం అన్నారు. ఈ విషయమై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యులను సమకూర్చాలని కోరారు. సెప్టెంబర్ 30న జిల్లాలో జగనన్న ఆరోగ్య శిబిరాలు ప్రారంభించి వైద్య సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం, ఆశా వర్కర్, వాలంటీర్లు తాము జరిపిన సర్వే ప్రకారం వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలకు తరలించి వారందరికీ చికిత్స అందించేలా మరింత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందించి ఆరోగ్యకర సమాజానికి కృషి చేస్తుందని వైద్యాధికారులు, సిబ్బంది ఎంతో బాధ్యతగా ఆ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. క్రానికల్ డిసీజ్ కేసులు గుర్తించారా? ఎక్కువగా ఏ ఏ జబ్బులతో రోగులు శిబిరానికి వస్తున్నారని వైద్యులను ప్రశ్నించగా సీజనల్ వ్యాధుల పైన అధికంగా కేసులు నమోదు అవుతున్నాయని వారు కలెక్టర్ కు తెలిపారు. ఇంటింటికీ వాలంటీర్లు, ఏ ఎన్ ఎం ల ఆరోగ్య సర్వే తో పాటు గ్రామ సచివాలయ పరిధిలోని సిడి ఎన్సిడి సర్వే జాబితా వివరాలు ఆధారంగా రోగులను గుర్తించి ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకుండా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆరోగ్య శ్రీ క్రింద అత్యవసర



పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ఆసుపత్రుల పై శిబిరానికి వచ్చే రోగులకు అవగాహన కల్పించాలని సూచించారు. శిబిరానికి వచ్చే వారికి అవసరమైన ఆరోగ్య చికిత్సలతో పాటు మనోధైర్యాన్ని నింపాలన్నారు. అనారోగ్యంతో అధిక డబ్బులు ఖర్చుపెట్టి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోకూడదన్న ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామాల్లో నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, అడిషనల్ డిఎం హెచ్ ఓ డాక్టర్ భాను నాయక్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి, భీమవరం పాలకొల్లు ఆకివీడు నరసాపురం ఐఎంఎ ప్రతినిధిలు, తదితరులు పాల్గొన్నారు.

# 25 లీటర్ల సారా కేసుల్లో ఇరువురు అరెస్ట్..

**ప్రత్తిపాడు: అక్టోబర్ 4 ( శ్రీ చక్ర )**

నాటు సారా అక్రమ రవాణాలో 20 లీటర్ల సార్ తో ఒక వ్యక్తి టీవీఎస్ జూపిటర్ బండి స్వాధీనం, అలాగే మరో ఐదు లీటర్లతో ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు అని ప్రత్తిపాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. అశోక్ తెలిపారు.కాకినాడ జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్ కాజల్ మేడం ఆదేశాల ప్రకారం ప్రత్తిపాడు స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో గల ప్రత్తిపాడు మండలం మరియు కిర్లంపూడి మండలంలో విస్తృతంగా దాడులు చేసి కృష్ణావరం గ్రామం లో పప్పుశెట్టి గన్నియ్య ,అను వ్యక్తి వద్ద 05 లీ నాటు సారాయి తో కేసు నమోదు చేయడమైనది, పెద్దిపాలెం నుండి ధర్మవరం రోడ్లో వాహన తనిఖీలు నిర్వహించగా టీవీఎస్ జూపిటర్ మోటార్ సైకిల్ మీద 20 లీటర్ల నాటు సారాయి రవాణా చేస్తూ గేసాల సుబ్రహ్మణ్యం,. చేబ్రోలు , గొల్లప్రోలు మండలం అను వ్యక్తి నీ అదుపులోకి తీసుకుని అరెస్టు చేయడమైనది అతనికి సారా ఇచ్చిన పెద్దిపాలెం గ్రామం చెందిన బొందలపు రాజు, పెద్దిపాలెం గ్రామం అను వ్యక్తిపై పరారీ కేసు నమోదు చేయడమైందని ప్రత్తిపాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.అశోక్ తెలిపినారు. ఈ దాడుల్లో మరియు కార్యక్రమంలో సెబ్ ఏస్.ఐ.బి. శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్. వెంకన్న దొర , కృష్ణార్జున, కానిస్టేబుల్స్.



ఆర్.దొరబాబు, ఏ.రాజు, సలాం ఖాన్ , పాల్గొన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల నుంచి మళ్లించడానికి బాబు అరెస్ట్





సందట్లో సడే మియా అన్న చందాన దొంగ ఓట్ల ప్రక్రియ...

నియోజకవర్గంలో ప్రకృతి వనరుల దోపిడీకి అడ్డుకట్ట ఏది...

టిడిపి శ్రేణులను బెదిరించాలనుకుంటే కుదిరే పని కాదు

"తాము సైతం చంద్రబాబు అండగ "నియోజకవర్గ ప్రజలు

గత నెల వరకు 410 కోట్ల అభివృద్ధి,ఈ నెలకి 975 గా అభివృద్ధి పెరిగిందా...

: చంద్రగిరి అభివృద్ధిపై నిప్పులు చెరిగిన పులివర్తి నాని

**చంద్రగిరి,అక్టోబర్ 4 (శ్రీచక్ర)**

రాష్ట్రంలో వస్తున్న ప్రభుత్వ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మరలించటానికే చంద్రబాబు నాయుడుని ఎలాంటి ఆధారాలు లేని ఇలాంటి అక్రమ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపారని నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో గత 20 రోజులుగా "తాము సైతం చంద్రన్నకు అండగా" అంటూ నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో బుధవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, యువత పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం దీక్షా శిబిరానికి చేరుకొని ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన దీక్ష చేస్తున్న నియోజకవర్గ ప్రజలకు పులివర్తి నాని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అది నాయకుడు బెయిలు పైన విడుదల కావాలని టిడిపి శ్రేణులు నిరసన కార్యక్రమాలలో పాల్గొంటూ ఉంటే, వైసిపి నాయకులు సందట్లో సడేమియా అన్న చందాన దొంగ ఓట్లు ప్రక్రియకు పూనుకుంటున్నారని ఆరోపించారు. టిడిపికి అనుకూలమైన వారి ఓట్లను తొలగించడానికి పన్నగాలు పన్నుతున్నరని వివరించారు. ఇలాంటి వాటిల్లో వైసిపికి చంద్రగిరి ఆదర్శమని, ముందు ఇక్కడ చేపట్టి, అనంతరం రాష్ట్ర మంత అమలు చేస్తున్నట్లు తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం విలువైన సహజ వనరులకు పుట్టినిల్లుని, ఇప్పటికే ఇక్కడున్న సహజవనరులను ఎక్కువ మొత్తంలో ఎమ్మెల్యే తన అనుచర వర్గంతో కలిసి దోచుకున్నారని చెప్పారు. సహజ వనరుల దోపిడీకి అడ్డుకట్ట వేసే పరిస్థితి చంద్రగిరి నియోజకవర్గంలో కాన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విషయానికి టిడిపి కార్యకర్తలను బెదిరిస్తున్నారని, అలాంటి తాటాకు చప్పులకు టిడిపి శ్రేణులు బెదరని వైసీపీ గుర్తెరిగి ప్రవర్తిస్తే మంచిదని హెచ్చరించారు.ఇప్పటికే ఓపిక నశించిందని టిడిపి ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ కావటంతో వైసిపి మునుగడ సాధించ గలుగుతూ ఉందని, ఇకమీదట దెబ్బకు దెబ్బ తీయటానికి వెనుకాడ బోమన్నారు. స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి గత నెల వరకు నియోజకవర్గంలో 410 కోట్లతో అభివృద్ధి చేసేసినట్లు చెప్పేవాడని, ఈ నెలలో 975 కోట్లు అభివృద్ధి చేశామని ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నట్లు చెప్పారు.తుడా నిధులలో పనులు అన్ని ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల సూట్ కేస్ కంపెనీలకే పోతున్నట్లు నియోజకవర్గ ప్రజలకు తెలిసిపోయింది అన్నారు. ఇలా చెప్పుకుంటూ వెళ్తే అవినీతి గుట్టలు ఎన్నో ఉన్నాయని తెలియజేశారు. ఏది ఏమైనా తమ అధినేత అక్రమరసుడు నుంచి విడుదలయ్యే వరకు నిరసన దీక్షలు కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షలకు మద్దతు తెలుపుతున్న అన్ని వర్గాల ప్రజలకు, మహిళలకు, యువతకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు చెప్పారు .ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం లోని చంద్రగిరి ,పాకాల, రామచంద్రాపురం, తిరుపతి రూరల్, చిన్నగొట్టిగల్లు, యర్రావారి పాలెం మండలాల నుంచి టిడిపి, శ్రేణులు, మహిళలు, యువత , నాయకులు పాల్గొన్నారు.

# యర్రావారిపాలెంలో"బాబుతో నేను" కరపత్రాలు పంపిణీ...

"బాబుతో నేను" అనే కార్యక్రమంలో పాల్గొంటే అక్రమ కేసులు పెడతారా...?

టిడిపి క్యాడర్ పై అక్రమంగా గంజాయి కేసులను బనాయిస్తారా...

ఫోన్లు చేసి టిడిపి నాయకులను, కార్యకర్తలను భయపెడతారా...?

ప్రజాస్వామ్యబద్ధంగా గెలవాలే...గానీ...?

మద్యంతో ప్రజలను మభ్యపెట్టి వారి మధ్య చిచ్చు పెట్టడం ఏంటి...?

మీ స్వార్థ రాజకీయాల కోసం వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు...

: పులివర్తి సుధా రెడ్డి.

**యర్రావారిపాలెం 04 అక్టోబర్ (శ్రీచక్ర)**

చంద్రగిరి నియోజకవర్గంలోని యర్రావారిపాలెం మండలంలో "బాబుతో నేను" కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి పాల్గొన్నారు. యర్రవారిపాలెం మండలం చింతగుంట పంచాయతీలో ఇంటి ఇంటి కి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకుంటూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ నాని కి ఒక్కసారి ఎమ్మెల్యే గా అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. కార్యకర్తలు అక్రమ కేసులకు అధర్య పడకుండా ముందుకు సాగాలని చంద్రగిరి ఎమ్మెల్యే చెవన్న సోషల్ మీడియాలో నానితోపాటు ప్రచారంలో ఉన్న కార్యకర్తలపై గంజాయి, మత్తు పదార్థాలు వంటి ఇతర అక్రమ కేసులు బనాయించి, నానితోపాటు కార్యకర్తలు ఇరగకూడదని ఫోన్ చేసి ఎమ్మెల్యే బెదిరిస్తున్నారు. మీ స్వార్థ రాజకీయాల కోసం వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. దొంగ ఓట్లతో గెలవాలి అనుకున్న మీరు మా కార్యకర్తలపై అక్రమ కేసులు ఎందుకు... నియోజకవర్గ అభివృద్ధి చేయమని ప్రశ్నిస్తే కుక్కర్ లు పంచుతున్నారు. ప్రతి ఇంటిలోనూ కుక్కర్ లు ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నేను సిద్ధంగా ఉన్నాను మీరు రండి గ్రామాలను అభివృద్ధి చేద్దాం...చింతగుంట పంచాయతీ ఆది ఆంధ్రవాడ లో



పర్యటిస్తున్నపుడు గ్రామస్తులు తమ గ్రామానికి మౌలిక వసతులు కరువైయ్యాయని తెలిపారు. తాగునీటి పైప్ లైన్ లేదని, విద్యుత్ దీపాలు లేవని, వీధి దీపాలు లేని కారణంగా పాము కాటుకు గురై నలుగురు మృతి చెందినట్లు సుధా రెడ్డికి తెలిపారు. పల్లె ముందర ఉన్న రహదారిపై స్పీడ్ బ్రేకర్ లు లేనందున ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. స్పందించిన సుధారెడ్డి సమస్యలపై మండల తహసీల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రెండురోజుల్లో సమస్యలు పరిస్కారం చేయకపోతే స్వంత నిధులతో ఆది ఆంధ్రవాడ ప్రజలు తెలిపిన సమస్యలు తీరుస్తామని సుధారెడ్డి తెలిపారు.

# బెంగాల్‌లోనే ఎక్కువగా యాచకులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 4, (శ్రీచక్ర):**

దేశంలో ఎక్కువగా బెంగాల్ లో యాచకులు ఉన్నారు. భిక్షాటన చేసుకుంటూ రెండు పూటల కడుపు నింపుకుంటున్నారు. అయితే ఇండియా చూసుకుంటే యాచకుల సంఖ్య ఎక్కువగానే ఉంది. వివిధ నగరాల్లో రోడ్లపై, సిగ్నల్స్ దగ్గర, మాల్స్ వెలువల, ఆలయం దగ్గర బిచ్చగాళ్లు కనిపిస్తూ ఉంటారు.భారతదేశంలో సుమారు 4 లక్షల మంది భిక్షాటన చేసుకుంటూ తమ కుటుంబాలను పోషిస్తున్నారు. వాస్తవానికి ఇవి ప్రభుత్వం చెబుతున్న గణాంకాలు. కానీ దీనికి మించిన సంఖ్యలో కూడా బిచ్చగాళ్లు ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.అలాగే ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం చూసుకుంటే అత్యధికంగా యాచకులు కలిగిన రాష్ట్రంగా పశ్చిమ బెంగాల్ నిలిచింది. ఆ రాష్ట్రంలో బిచ్చగాళ్ల సంఖ్య దాదాపు 81 వేలకు పైగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసుకుంటే దేశంలో మొత్తం 4 లక్షల 13 వేల మంది భిక్షాటన చేసేవాళ్లు ఉన్నారు. అయితే వీరిలో రెండు లక్షల మందికి పైగా పురుషులు.. అలాగే దాదాపు రెండు లక్షల మంది మహిళలు భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అలాగే దీంతోపాటు చిన్నారులు సైతం యాచక వృత్తిలోనే ఉన్నారు. ఇక పశ్చిమ బెంగాల్ తర్వాత చూసూకుంటే ఉత్తరప్రదేశ్‌లో 65 వేలకు పైగా భిక్షాటన చేసుకునే వాళ్లు ఉన్నారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లు ఉన్నాయి. అయితే చండీగఢ్‌లో కేవలం 121 మంది భిక్షగాళ్లు మాత్రమే ఉన్నారు.ఇక మరోవైపు చూసుకుంటే.. దేశంలో అతితక్కువగా బిచ్చగాళ్లు ఉన్న ప్రాంతం లక్షద్వీప్. లక్షద్వీప్‌లో కేవలం ఇద్దరు మాత్రమే యాచకులు ఉన్నారు. అలాగే ఇది కాకుండా దాద్ర నగర్ హవేలీలో 19 మంది, డామన్-డయ్యూలో 22 మంది వరకు భిక్షాటన చేసుకునే వాళ్లు ఉన్నారు. ఇక్కడ మరో విషయం ఏంటంటే ఈ సంఖ్య అనేది కచ్చితమైనది కాదు. ఎందుకంటే ప్రభుత్వం 2011లో నిర్వహించినటువంటి జనాభా లెక్కల ఆధారంగానే ఈ గణాంకాలను ఉన్నాయి.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జంతు దినోత్సవాం

**శ్రీకాళహస్తి అక్టోబర్ 4 ( శ్రీచక్ర ) :**



శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు "ప్రపంచ జంతు దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల లోని జంతుశాస్ర విభాగం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ దీనదయాళ్ అధ్యక్షత వహించారు. శ్రీ దీనదయాళ్ గారు మాట్లాడుతూ జంతువులు అనాదిగా మానవుడికి ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయని, అలాంటి జంతువులను సంరక్షించా ల్సిన బాధ్యత మనందరి పైనా ఉన్నదని తెలిపారు. కళాశాల ఐ.క్యు.ఏ.సి కో ఆర్డినేటర్ డాక్టర్ మాలతి గాబ్రియేల్ గారు మాట్లాడుతూ ఈ ఏడాది జంతు దినోత్సవ థీమ్ అయిన " బిగ్ ఆర్ స్మాల్, లవ్ దెమ్ ఆల్" గురించి వివరిస్తూ ఈ ప్రకృతిలో ప్రతి జీవి అవసరమని, మానవ ప్రమేయం వల్ల జీవ సమతుల్యత దెబ్బ తింటోందని విద్యార్థినులకు తెలిపారు. జువాలజి విభాగాధిపతి శ్రీమతి టి.శైలజ మాట్లాడుతూ అడవులను రక్షించడం ద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడవచ్చని, తరువాతి తరాలకు వాటిని అందించే బాధ్యత అందరిదీ అని గుర్తు చేశారు. రసాయనశాస్త్ర విభాగాధిపతి డా.వైష్ణవి గారు మాట్లాడుతూ ఒకప్పుడు పల్లెలో ఎక్కువ సంఖ్యలో ఉన్న పిచ్చుకలు నేడు కనిపించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఇతర కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి జర్మనీ విదేశీయులు



**శ్రీకాళహస్తి అక్టోబర్ 4 ( శ్రీచక్ర ) :**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి జర్మనీలో ఉన్న మంగేరియా విదేశీయులు సుమారు 20 మంది శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. జర్మనీ విదేశీయులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శిల్ప కళాల తో అద్భుతంగా ఉందని కొనియాడారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై పల్లె పల్లెలో "బాబుతో నేను" కరపత్రాల పంపిణీ...

"బాబుతో నేను" కరపత్రాలను పంపిణీ చేస్తున్న పులివర్తి వినీల్...

**చంద్రగిరి అక్టోబర్ 04 (శ్రీచక్ర)**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా "బాబుతో నేను" అనే కరపత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. బుధవారం సాయంత్రం భీమవరం, చిన్నరామాపురం, కోంగరవారిపల్లి గ్రామాలలో పులివర్తి వినీల్ గత కొద్దిరోజులుగా వాడవాడలలో పర్యటిస్తున్నారు. ముందుగా తమ గ్రామానికి వచ్చిన పులివర్తి వినీల్ కు కార్యకర్తలు అభిమానులు ఆహ్వానం పలికారు. మహిళలు, హారతులతో యువత టపాకాయలు పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, పక్షపూరితమైన రాజకీయ కోణంతో ముడిపడి ఉందని, లోకేష్ బాబు పై కూడా అక్రమ కేసులు బనాయించాలని, ఎదురులేని మూర?పు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు వినీల్ అన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేదని వీటన్నిటికీ 2024లో తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకుడు పులివర్తి నాని....నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వినీల్ కోరారు. వాడవాడలలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధు ఆవేదనలో న్యాయముందా?

తమిళ కథానాయకుడు సిద్దార్థ్ తన కొత్త చిత్రం 'చిన్నా' ప్రమోషన్ల కోసం బుధవారం హైదరాబాద్ వచ్చాడు. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషనల్ ప్రెస్ ఈవెంట్లో అతను చాలా ఎమోషనల్ అయ్యాడు. ఈ చిత్రానికి థియేటర్లు అడిగితే ఇవ్వలేదని.. తెలుగులో సిద్దార్థ్ సినిమాలు ఎవరు చూస్తారు అని మాట్లాడారని చెబుతూ అతను దాదాపుగా కన్నీళ్లు పెట్టుకున్నంత పని చేశాడు. తమిళంతో 'చిత్తా' పేరుతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని అక్కడ ఉదయనిధి స్టాలిన్.. మలయాళం, కన్నడలో పెద్ద పెద్ద సంస్థలు రిలీజ్ చేశాయని.. కానీ తెలుగులో మాత్రం ఈ పరిస్థితి వచ్చిందని అతను ఆవేదన వ్యక్తం చేశాడు. ఐతే తెలుగు వాళ్లు తనకు చాలా అన్యాయం చేసినట్లు అతను మాట్లాడటం కరెక్టా అన్నది ప్రశ్న. ఒకప్పుడు మన ప్రేక్షకులు అతణ్ని ఎలా నెత్తిన పెట్టుకున్నారో అందరికీ తెలుసు. సిద్ధుకు స్టార్ ఇమేజ్ వచ్చిందే తెలుగులో. కానీ అతను ఆ ఫాలోయింగ్, మార్కెట్‌ను నిలబెట్టుకోలేకపోయాడు.సరైన సినిమాలు చేయక మొత్తం ఫాలోయింగ్ దెబ్బ తీసుకున్నాడు. తర్వాత తమిళంలోకి వెళ్లిపోయి అక్కడే సినిమాలు చేసుకున్నాడు. చాలా ఏళ్ల తర్వాత అతను 'మహాసముద్రం' సినిమాతో రీఎంట్రీ ఇచ్చాడు. ఇంత గ్యాప్ తర్వాత సిద్ధు నటించాడంటే అందులో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని థియేటర్లకు వెళ్లిన ప్రేక్షకులకు తల బొప్పి కట్టింది. చాలా ఏళ్ల తర్వాత సిద్ధు ఫ్యాన్స్ తన కోసమే ఈ సినిమా చూశారు. ఈ చిత్రం గురించి సిద్ధు గొప్పగా మాట్లాడాడు. తీరా చూస్తే ఆ మాటలకు.. సినిమాలో విషయానికి పొంతన లేదని తేలింది. ఇక కొన్ని నెలల కిందట 'టక్కర్' అనే అనువాద చిత్రంతో పలకరించాడు సిద్ధు. పీపుల్స్ మీడియా లాంటి పెద్ద సంస్థ ఈ చిత్రాన్ని రిలీజ్ చేసింది. దీని గురించి కూడా సిద్ధు గొప్పగానే చెప్పాడు. తీరా చూస్తే సినిమా చివరి వరకు కూర్చోవడం కూడా ప్రేక్షకులకు కష్టమైంది.



# స్కంద మిగల్చబోయే నష్టం ఎంత

ఏదో వరుస సెలవుల పుణ్యమాని ఎంత బ్యాడ్ టాక్ ఉన్నా వీకెండ్ దాకా బాగానే నెట్టుకొచ్చిన స్కందకు అసలు పరీక్ష మంగళవారం నుంచి మొదలైపోయింది. సాధారణంగా హిట్టు సినిమాలకే వీక్ డేస్ లో డ్రాప్ ఉంటుంది.అలాంటిది నెగటివ్ టాక్ వచ్చిన వాటిని నిలబెట్టడం చాలా కష్టం. ఒక్కసారిగా థియేటర్ ఆక్యుపెన్సీలు తగ్గిపోయానని, అద్దెలు వస్తే చాలనే రీతిలో వసూళ్లు పడిపోయాయని బయ్యర్లు వాపోతున్నారు. పోనీ వచ్చే శని ఆదివారాలు ఏమైనా పికప్ అవుతాయనుకుంటే ఏకంగా ఏడెనిమిది కొత్త రిలీజులు ఉండటంతో ఆ ఆశ కూడా క్రమంగా ఆవిరయ్యేలా కనిపిస్తోంది. ఫైనల్ రన్ కు ఇంకా టైం ఉన్నప్పటికీ ప్రాథమికంగా వస్తున్న సమాచారం మేరకు ఎంత లేదన్నా స్కంద నష్టం 15 కోట్లకు పైనే ఉంటుందని ఇండస్ట్రీ టాక్. థియేట్రికల్ బిజినెస్ 46 కోట్లకు చేస్తే ఇప్పటిదాకా వసూలైన మొత్తం 26 కోట్లే. అంటే ఇంకో ఇరవై రావాలి. అప్పుడే బ్రేక్ ఈవెన్ అనిపించుకుంటుంది. కానీ పరిస్థితి చూస్తుంటే అంత సీన్ కనిపించడం లేదు. పైగా ఫలితం పసిగట్టడంతో మొదటి రోజు సాయంత్రం సెలెబ్రేషన్ తప్ప నిర్మాణ సంస్థ ఆ తర్వాత ఏ ఈవెంట్లు చేయలేదు. పోనీ ప్రెస్ మీట్ పెట్టి నిజమో అబద్ధమో పెద్ద హిట్టు కొట్టామనే ఆనందమూ పంచుకోలేదు. క్యాస్టింగ్ ని కూర్చోబెట్టి ఒక రౌండ్ టేబుల్ ఇంటర్వ్యూ చేయడం తప్పించి ఇంకెలాంటి మూమెంట్ లేదు. రామ్ సైతం సైలెంట్ అయిపోయాడు. డబుల్ ఇస్మార్ట్ కోసం ముంబై వెళ్లపోయే పనిలో ఉన్నాడు. శ్రీలీల వేరే షూటింగుల్లో బిజీ ఉంది. ఇక బోయపాటి శీను బయట కనిపించడం లేదు. స్కంద 2 తీస్తాడని ఆయన అన్నట్టుగా వస్తున్న వార్తలు మాత్రం అభిమానుల్లోనే అనుమానాలు రేపుతున్నాయి. అనవసరంగా ఇంకో ట్రోలింగ్ కి ఛాన్స్ ఇవ్వకుండా క్యాన్సిల్ చేయడమే బెటరని ఫ్యాన్స్ ఫీలవుతున్నారు. సలార్ స్థానంలో వచ్చిన స్కంద ఆ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోలేదు.




# తేనె తుట్టెను కదిపిన రైటర్

టాలీవుడ్ సీనియర్ రైటర్లలో ఒకడైన బీవీఎస్ రవి.. దర్శకుడిగా కూడా 'వాంటెడ్', 'జవాన్' చిత్రాలతో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు. గత ఏడాది నాగచైతన్య నుంచి వచ్చిన డిజాస్టర్ మూవీ 'థాంక్యూ'కు కథ అందించింది రవినే. బాలకృష్ణ సూపర్ హిట్ రియాలిటీ షో 'అన్‌స్టాపబుల్'కు కర్త కర్మ క్రియ అతనే. సినిమాలు, టీవీ షోల సంగతి పక్కన పెడితే రవి సోషల్ మీడియాలో కొంచెం యాక్టివ్‌గానే ఉంటాడు. తన మిత్రుడే అయిన హరీష్ శంకర్‌తో కూడా ఆ మధ్య ట్విట్టర్లో సంవాదంతో వార్తల్లో నిలిచాడు రవి. ఇప్పుడు ఆయన ట్విట్టర్లో పెట్టిన ఒక కామెంట్.. తెలుగుదేశం పార్టీ మద్దతుదారులకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. వాళ్లలో కొందరు రవి మీద ఘాటైన విమర్శలు చేస్తే.. ఇంకొందరు బూతుల వర్షం కురిపించేశారు. తెలుగుదేశం నేత బండారు సత్యనారాయణ అరెస్ట్ నేపథ్యంలో రవి పెట్టిన కామెంటే ఇందుకు కారణం. వైసీపీ మంత్రి రోజా మీద కొన్ని రోజుల కిందట బండారు సత్యనారాయణ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. దీనిపై వైసీపీ మౌత్ పీస్ లాగా మారిన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ట్విట్టర్ వేదికగా మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మకు ఫిర్యాదు చేయడం.. ఆ తర్వాత బండారు మీద కేసు నమోదు కావడం.. తాజాగా ఆయన్ని అరెస్ట్ చేయడం జరిగాయి.బండారు అరెస్ట్ నేపథ్యంలో రవి ట్విట్టర్లో స్పందించాడు. "ఈ అరెస్ట్ నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సింది ఏమంటే.. మైక్ దొరికింది కదా అని నోటికొచ్చింది పిచ్చి పిచ్చిగా వాగేయకూడదు" అని కామెంట్ చేశాడు. ఐతే ఈ కామెంట్ టీడీపీ వాళ్లకు మండిపోయేలా చేసింది. రోజా, కొడాలి నాని, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి లాంటి వాళ్లు ఇంత కంటే దారుణమైన మాటలు అన్నపుడు రవి ఎక్కడికిపోయాడని వాళ్లు ప్రశ్నించారు. అప్పుడు కూడా ఆ వ్యాఖ్యలను ఖండించి ఉంటే హీరో అయ్యేవారని.. కేవలం టీడీపీ నాయకుడి అరెస్ట్ మీద మాత్రమే స్పందించడం, నీతులు చెప్పడం ఏంటని వాళ్లు ఆయనపై మండిపడ్డారు.



# రష్మిక కాదు.. శ్రీలీలేనట

టాలీవుడ్లో ప్రస్తుతం బిజీయెస్ట్ హీరోయిన్ అయిన శ్రీలీల గురించి ఇటీవల ఒక రూమర్ జోరుగా వినిపించింది. ఒకేసారి చాలా సినిమాలు ఒప్పేసుకోవడంతో.. అన్నింటికీ డేట్లు సర్దుబాటు చేయలేక ఆమె ఒకట్రెండు సినిమాలు వదులుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నదే ఆ రూమర్.ఆమె వైదొలిగిన ప్రాజెక్టుల్లో విజయ్ దేవరకొండ సినిమా కూడా ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగింది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ హీరోగా సితార ఎంటర్టైన్మెంట్స్ వాళ్లు నిర్మిస్తున్న చిత్రంలో ఆమె లేదని మీడియా, సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఆమె స్థానంలోకి రష్మిక మందన్నా వచ్చేసిందని కూడా అన్నారు. అందరూ నిర్మాణ సంస్థ దీని గురించి స్పందించకపోవడంతో ఈ న్యూస్ పక్కా అని.. మళ్లీ విజయ్-రష్మిక జోడీని చూడబోతున్నామని అందరూ ఫిక్సయిపోయారు. కానీ ఇప్పుడు చావు కబురు చల్లగా చెప్పాడు నిర్మాత నాగవంశీ. విజయ్‌తో తాము నిర్మిస్తున్న సినిమాలో శ్రీలీలే హీరోయిన్ అని నాగవంశీ ఒక ఇంటర్వ్యూలో తేల్చేశాడు. శ్రీలీల తమ చిత్రం నుంచి తప్పుకుందన్న రూమర్ ఎవరు పుట్టించారో.. ఎందుకు పుట్టించారో తెలియదని.. తాము మాత్రం కాస్ట్ విషయంలో ఎలాంటి మార్పూ చేయట్లేదని నాగవంశీ స్పష్టం చేశాడు. శ్రీలీలే తమ సినిమాలో హీరోయిన్ అని.. అదే ఫైనల్ అని అతనన్నాడు. ఎప్పుడో మొదలు కావాల్సిన చిత్రం 'లైగర్' డిలే వల్ల.. అలాగే దిల్ రాజు ప్రొడక్షన్లో పరశురామ్‌తో సినిమాను విజయ్ ముందు ఆరంభించడం వల్ల ఆలస్యం అయిందని అతను తెలిపాడు. ఈ సినిమా వంద కోట్లకు పైగా బడ్జెట్లో తెరకెక్కుతున్నట్లు నాగవంశీ వెల్లడించడం విశేషం. విజయ్ మీద వంద కోట్ల బడ్జెట్ కూడా ఎక్కువ అనుకుంటే.. అంతకుమించి ఖర్చు పెడుతున్నట్లు నాగవంశీ చెప్పడం ఆశ్చర్యం కలిగించే విషయమే. ఇదంతా దర్శకుడు గౌతమ్ మీద నమ్మకంతో పెడుతున్న బడ్జెట్టే అని.. ఈ సినిమా క్లిక్ అయితే మామూలుగా ఆడదని.. లేదంటే ఏం జరుగుతుందో చెప్పలేమని నాగవంశీ అన్నాడు.



# విశాల్ దెబ్బకు మొత్తం కదిలింది

తమిళ కథానాయకుడు, నిర్మాత విశాల్.. ఇటీవల ముంబయి సెన్సార్ బోర్డులో అవినీతిపై చేసిన ఆరోపణలు.. అతను రిలీజ్ చేసిన వీడియో సంచలనం రేపిన సంగతి తెలిసిందే.తన కొత్త చిత్రం 'మార్క్ ఆంటోనీ' హిందీ వెర్షన్ సెన్సార్ చేయించేందుకు రూ.6.5 లక్షలు లంచం ఇవ్వాల్సి వచ్చిందని అతను వెల్లడించాడు. స్క్రీనింగ్‌కు రూ.3 లక్షలు, సెన్సార్ సర్టిఫికేషన్‌కు రూ.3.5 లక్షలు ఇచ్చానంటూ ఎవరెవరికి డబ్బులు పంపింది అకౌంట్ వివరాలతో సహా అతను సోషల్ మీడియాలో పెట్టేశాడు.ఈ వ్యవహారం ఫిలిం ఇండస్ట్రీలో దుమారం రేపింది. సెన్సార్ బోర్డులో అవినీతి గురించి వివిధ ఇండస్ట్రీలో పెద్ద చర్చ జరిగింది. అలాగే సోషల్ మీడియాలో కూడా దీని మీద డిస్కషన్లు నడిచాయి. మీడియాలో ఈ వార్త సంచలనం రేపడంతో వెంటనే ప్రభుత్వం వైపు నుంచి చర్యలు కూడా మొదలయ్యాయి. ఈ వ్యవహారం మీద విచారణకు కమిటీ కూడా వేసింది మహారాష్ట్ర ప్రభుత్వం.ఐతే ఈ వ్యవహారం అంతటితో ముగియలేదు. కేంద్ర స్థాయిలో కూడా సెన్సార్ బోర్డు అవినీతి మీద చర్యలకు అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. కేంద్ర సెన్సార్ బోర్డు ఛైర్మన్ ప్రసూన్ జోషి ఈ వ్యవహారంపై అత్యవసర సమావేశం ఏర్పాటు చేశాడు. విశాల్ ఆరోపణలపై చర్చించేందుకు.. సెన్సార్ బోర్డులో అవినీతిని అరికట్టేందుకు ఏం చేయాలన్నదానిపై ఈ సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. వివిధ రాష్ట్రాల సెన్సార్ బోర్డు ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నారట. విశాల్ ఆరోపణల మీద నేషనల్ మీడియాలోనూ చర్చ జరగడంతో.. ముంబయి సెన్సార్ బోర్డులో అప్పట్నుంచి కార్యకలాపాలు ఆగిపోయిన్లు తెలుస్తోంది. పలు చిత్రాల సెన్సార్ పెండింగ్‌లో పడింది.



Printed and Published and Owned by **K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **Phone No. 9491789892, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**